




# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 160 పేజీలు - 08

శనివారం, సెప్టెంబర్ 2, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati







## మోదీపై యుద్ధం ప్రకటించిన
# ఇండియా కూటమి

**- త్వరలోనే దేశవ్యాప్తంగా ర్యాలీలు - బీజేపీ అంచనాలు తారుమారు చేశామన్న రాహుల్ గాంధీ**

**- బీజేపీ ఓటమికి బలమైన నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడి - అందరి నుండి తీసుకొని కొందరికే మోదీ మేలు చేస్తున్నారని విమర్శ**




ముంబై (ప్రశ్న న్యూస్) ముంబయిలో భేటీ అయిన ఇండియా కూటమి కీలక ప్రకటన చేసింది. కోఆర్డినేషన్ కమిటీ సభ్యుల పేర్లు అధికారికంగా ప్రకటించింది. ఇందులో కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్, ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్, తమిళనాడు ముఖ్యమంత్రి ఎమ్కే స్టాలిన్, టీఎమ్సీ జనరల్ సెక్రటరీ అభిషేక్ బెనర్జీ ఉన్నారు. వీరితో పాటు శివసేన ఎంపీ సంజయ్ రౌత్, బిహార్ డిప్యుటీ సీఎం తేజస్వీ యాదవ్, జేడీయూ లీడర్ లలన్ సింగ్, ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా, ఝార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ పేర్లనూ ఖరారు చేశారు. ఎస్పీకి జావద్ అలీ ఖాన్, సీపీఐ నేత డీ రాజా, జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, పీడీపీ చీఫ్ మెహబూబా ముఫ్తీని కూడా ఎంపిక చేశారు. ఇకపై కూటమి తీసుకునే నిర్ణయాలతో పాటు అనుసరించాల్సిన వ్యూహాలను ఈ కమిటీయే ఖరారు చేస్తుంది. ప్రచార వ్యూహాలు, జాతీయ స్థాయి అజెండాలనూ త్వరలోనే ప్రకటించనున్నారు. అయితే కన్వీనర్ పేరుని మాత్రం ఇంకా ప్రకటించలేదు. నిజానికి కన్వీనర్ పేరుతో పాటు లోగో కూడా లాంచ్ చేస్తారని అంతా భావించారు. మీటింగ్ ప్లాన్‌లోనూ ఈ అంశాలున్నాయి. కానీ చివరి నిముషంలో ప్లాన్ మారిపోయినట్టు సమాచారం. సీనియర్ నేతల సూచనలు, సలహాల వల్ల అప్పటికప్పుడు ప్రణాళికలు మార్చినట్టు తెలుస్తోంది. 14 మంది సభ్యులతో కూడిని కమిటీని ఏర్పాటు చేసినట్టు ఉద్ధవ్ థాక్రే శివసేన నేత సంజయ్ రౌత్ వెల్లడించారు. ఇక ఈ భేటీలో మూడు కీలక తీర్మానాలు చేసింది కూటమి. 3లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేసేందుకు అన్ని పార్టీలు అంగీకారం తెలిపినట్టు కూటమిలోని కీలక నేతలు ప్రకటించారు. ఈ నెల మూడో వారం నుంచి ర్యాలీలు చేయాలని నిర్ణయించారు. ప్రజాసమస్యలపై పోరాడడమే తమ ఉద్దేశమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వెల్లడించారు. సీట్‌ల షేరింగ్‌పై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇచ్చిపుచ్చుకునే ధోరణిలోనే సీట్ల సర్దుబాటు జరుగుతుందని స్పష్టం చేశారు.“లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని తీర్మానించాం. ఈ నెల మూడో వారం నుంచి ర్యాలీలు చేపట్టనున్నాం. సీట్ల షేరింగ్‌పై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం. ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తపడాలని నిర్ణయించుకున్నాం. ప్రజాసమస్యలపై పోరాటం చేయడమే

6లో ▶

## మహాత్ముని స్ఫూర్తితోనే
# తెలంగాణ సాధన

- ప్రపంచాన్ని గాంధీ సిద్ధాంతం ప్రభావితం చేస్తోంది

**- హైదరాబాద్‌లో స్వాతంత్ర్య వజ్రోత్సవం ముగింపు వేడుకలు**
**- కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం కేసీఆర్**
**- గాంధీజీ మాటల ప్రేరణతోనే తెలంగాణలో అభివృద్ధి అన్న కేసీఆర్**

6లో ▶



## తెలంగాణలో భారీ పెట్టుబడి

**- గొరిల్లా గ్లాస్ తయారీ సంస్థ రూ. 934 కోట్లు పెట్టుబడి**

**- 800 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కలిగే అవకాశం**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ కొనసాగుతోంది. మరో విదేశీ సంస్థ రాష్ట్రంలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. ప్రపంచ అగ్రగామి సంస్థ కార్నింగ్ తెలంగాణలో పెట్టుబడి పెట్టాలని నిర్ణయించుకుంది. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి కేటీఆర్‌తో కార్నింగ్ కంపెనీ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలోనే కార్నింగ్ సంస్థ మొబైల్ స్క్రీన్స్‌కు వేసుకునే

6లో ▶



## అన్ని వర్గాల కౌలు రైతులకు
# అండగా ఉంటున్నాం

**- ఇలాంటి ప్రభుత్వం ఎక్కడా లేదన్న జగన్**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలోని కౌలు రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని స్పష్టం చేశారు ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్. కౌలు రైతులకు పెట్టుబడి సాయంగా తొలి విడత నిధులను తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన జగన్ దేశంలో ఎక్కడా లేనివిధంగా కౌలు రైతులకు తోడుగా నిలబడే ప్రభుత్వం తమదేనన్నారు. తొలి విడతగా రాష్ట్రంలోని 1, 46,324 మంది కౌలు రైతులకు 109,74 కోట్లు జమ చేస్తున్నామన్నారు జగన్. ఇంకా ఆయన ఏమన్నారంటే దేశంలోనే తొలిసారిగా కౌలు రైతులతోపాటు దేవాదాయ, అటవీ భూములు సాగు చేస్తున్న

6లో ▶



# పార్కింగ్ బాధలకు చెక్

**- చార్మినార్ వద్ద పార్కింగ్ కష్టాలకు చెక్**
**- మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిర్ణయం**
**- సెప్టెంబర్ 16 నుంచి బిడ్డింగ్**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నగరంలో ప్రముఖ పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధిగాంచిన చార్మినార్ వద్ద పార్కింగ్ సమస్యకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చార్మినార్‌ను చూసేందుకు కుటుంబ సమేతంగా, స్నేహితులతో కలిసి వచ్చే అనేక మంది పర్యాటకులకు పార్కింగ్ సమస్య చాలా ఏళ్లుగా వేధిస్తున్న విషయం తెలిసిందే.

6లో ▶



## ఆగస్టులో ఎప్పుడూ చూడనంత వేడి

**- 122 ఏళ్లలో తొలిసారి ఇలా**

**- ఐఎండి కీలక విషయాలు వెల్లడి**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఈ ఏడాది ఆగస్టు నెల అత్యంత వేడిగా, పొడిగా ఉన్నట్లు భారత వాతావరణ విభాగం తెలిపింది. జులై 2023, 1.20 లక్షల సంవత్సరాలలో అత్యంత వేడి నెల అని ప్రపంచ వాతావరణ సంస్థ పేర్కొన్న విషయం తెలిసిందే. జులై తర్వాత వచ్చిన ఆగస్టు నెల కూడా అత్యంత వేడిగా, పొడిగా ఉన్న ఆగస్టు నెలగా నిలిచినట్లు ఐఎండీ పేర్కొంది. 1901 తర్వాత ఈ ఏడాది ఆగస్టు నెలలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయని, వాతావరణం చాలా పొడిగా ఉందని భారత వాతావరణ

6లో ▶



## గడప గడపతో గెలుద్దాం,
## కాంగ్రెస్ రుణం తీర్చుకుందాం

**- ఖమ్మం గడప గడపకు కార్యక్రమంలో పొంగులేటి**



**ఖమ్మం (ప్రశ్న న్యూస్)** మరో మూడు నెలల్లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ జోరు పెంచింది. ఆ పార్టీ నేతలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలోని అడుగడుగునా ఆ పార్టీ నేతలు ముమ్మర ప్రచారం చేపట్టారు. రానున్న ఎన్నికల్లో ఎలాగైనా అధికారం దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేపట్టారు. ఖమ్మం పట్టణంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి గడప గడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టే పథకాల గురించి వివరించారు. బీఆర్ఎస్ వైఫల్యాల గురించి ప్రజలకు తెలియ జేశారు. తెలంగాణలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలని, అదే అందరి లక్ష్యం

6లో ▶

## అమరావతి రైతులకు
## సుప్రీంకోర్టు శుభవార్త

**- ఆర్ 5 జోన్ పై సుప్రీం కోర్టులో కీలక పరిణామాలు**



**న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆర్-5 జోన్ పై ఏపీ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై స్టే ఇవ్వడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆర్-5 జోన్ లో ఇళ్ల నిర్మాణం చేపట్టవద్దంటూ ఏపీ హైకోర్టు గతంలో మధ్యంతర ఉత్తర్వులను జారీచేసింది. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. తాజాగా ఈ పిటిషన్ పై జస్టిస్ సంజీవ్

6లో ▶

# జమిలి ఎన్నికలకు
## జై కొట్టనున్న కేంద్రం

**- మాజీ రాష్ట్రపతి కోవింద్ కు కీలక బాధ్యతలు**
**- ‘ఒక దేశం - ఒకే ఎన్నిక’ కోసం ప్యానెల్ ఏర్పాటు**
**- కమిటీకి మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ సారథ్యం**
**- పార్లమెంట్ లో బిల్లు పెట్టే యోచనలో కేంద్ర ప్రభుత్వం**

6లో ▶



## ఆగస్టు మాసంలోనూ
## రూ.1.6 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు

- ఆగస్టు నెల జీఎస్టీ వివరాలు వెల్లడించిన కేంద్రం
- రూ.1.6 లక్షల కోట్ల మార్కు అందుకోవడం ఇది వరుసగా మూడోసారి
- గతేడాది ఆగస్టుతో పోల్చితే 11 శాతం పెరుగుదల

6లో ▶




## చంద్రబాబుకు
## ఐటీ నోటీసులు..?

**- ముడుపుల ఆ భియోగాలు**



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో ఎన్నికలకు సిద్ధం అవుతున్న వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. టీడీపీ అధినేత చంద్రబాబుకు ఆదాయపు పన్ను శాఖ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇన్ఫ్రా కంపెనీల సబ్ కాంట్రాక్టుల ద్వారా రూ 118 కోట్లు ముడుపులు తీసుకున్నారనే అభియోగాల కింద చంద్రబాబుకు నోటీసులు జారీ చేసినట్లు ఒక ప్రముఖ జాతీయ దినపత్రిక పేర్కొంది. షోకాజ్ నోటీసుల పై

6లో ▶

## భారత అమర జవాన్ల స్మృతి వనం కోసం ప్రతి గ్రామం ప్రతి ఇంటి నుండి మట్టి సేకారణ



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఆజాది కా అమృత్ మహొత్సవ్ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా నా దేశం నా మట్టి అనే కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా పాపన్నపేట మండలంలో కొత్తపల్లి గ్రామంలో స్థానిక కోదండ రామాలయంలో కలిశానికి పూజలు నిర్వహించి లాంచనంగా ఈ కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం పరిణీత ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి చేతులమీదుగా ప్రారంభం చేయడం జరిగింది. ప్రతి గ్రామం నుండి ప్రతి ఇంటి నుండి పిడికెడు మట్టి గాని బియ్యం గాని ప్రతి ఇంటి నుండి సేకరించి ఢిల్లీకి పంపించడం జరుగుతుంది. ఢిల్లీలో భారత అమర జవాన్ల స్మృతి వనం నిర్మాణం కోసం ప్రతి ఇంటి నుండి సేకరించిన మట్టి నీ కలపడం జరుగుతుంది ఈ పవిత్ర యజ్ఞంలో ప్రతి భారతీయుడు భాగస్వామి కావాలని మన ప్రియతమ నరేంద్ర మోడీ సంకల్పించడంతో బిజెపి శ్రేణులు పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల 17వ తారీఖు వరకు ప్రతి గ్రామంలో కూడా ఈ విధమైన కార్యక్రమాల ద్వారా మట్టిని సేకరించి ఢిల్లీకి పంపించడం జరుగుతుందని మండల అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లప్ప జిల్లా నాయకులు నారాయణ మండల నాయకులు గౌస్ వెంకట్ లక్ష్మణరావు భూత అధ్యక్షులు లింగం దుర్గయ్య గ్రామ బిజెపి నాయకులు యాదగిరి శ్రావణ్ దుర్గయ్య నర్సింలు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గువ్వల బాలయ్య సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొన్న చందుపట్ల సునీల్ రెడ్డి



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని మండలం మల్లె పెల్లి గ్రామములోని గువ్వల బాలయ్య అనే వ్యక్తి సంవత్సరీకం కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించినటువంటి వ్యక్తి బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల సునీల్ రెడ్డి. బాలయ్య భార్య అయినటువంటి గువ్వల రాజమ్మకు వారి కుమారుడైనటువంటి గువ్వల తిరుపతికి భగవంతుడు బాలయ్య ఆత్మకు శాంతి చేకూరాలనిధైర్యం చెప్పినా రు వారి వెంట పోతన వేణి క్రాంతి ఎడ్ల సదాశివ. శ్యాము శ్రీనివాస్ బుర్ర రాజు తదితరులు పాల్గొన్నారు

## దళిత బంధు దగాపై కాంగ్రెస్ పార్టీ ధర్నా

**ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు**



మంథని (ప్రశ్న న్యూస్ )మంథని అంబేడ్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దళిత బంధు నిరుపేదలైన అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మంథని అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీగా వెళ్లి ఆర్ డి ఓ కు వినతి పత్రం సమర్పించారు.అనంతరం నాయకులు ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజు, ఎస్సీ సెల్ మంథని మండల అధ్యక్షులు మంథని రాకేష్ ప్రజలు మాట్లాడుతూమంథని నియోజకవర్గంలో దళిత బంధు సంబంధించిన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయకుండా బిఆర్ఎస్ పార్టీకార్యకర్తలకు,నాయకులకు ప్రజాప్రతినిధులకు ప్రభుత్వం ఎంపిక చేసి ఇస్తున్నట్లు తెలిసినందున,ప్రభుత్వం వెంటనే గుర్తించి పార్టీలకు అతీతంగా అందరికీ పేద దళిత కుటుంబాలను పారిదర్శకంగా ఎంపిక చేయాలని అన్నారు.మంథని నియోజకవర్గ ప్రాంతంలో దళిత బందుకు సంబంధించి మంథనిలో బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్, ఉప సర్పంచ్, బి ఆర్ ఎస్ కార్యకర్తలు నాయకులకు ఒక హొంగార్డుకు ఇస్తున్నరని తెలిపారు.ప్రభుత్వం పారదర్శకంగా దళిత బంధును నిరుపేదలైన ప్రతి దళిత కుటుంబనికి దళిత బందు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్క ఊరిలో నిజమైన పేదవాలను గుర్తించి దళిత బంధు ఇవ్వాలని కోరారు.ప్రలోభాలకు గురిచేస్తూ దళితుల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభూత్వన్ని గద్దె దించుతామని తెలిపారు.మంథని మండలంలో మహిళలు మాట్లాడుతూ మీ టిఆర్ఎస్ పార్టీలో ఉన్నోళ్లకే దళిత బంధు ఇచ్చుడు కాదు అందరికీ దళిత బంధు ఇవ్వాలని లేకుంటే మిమ్మల్ని గ్రామాలకు రానివ్వమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ సెల్ ఎస్టీ సెల్ బీసీ సెల్ మైనార్టీ సెల్ యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ మహిళా సోదరీమణులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులకుపోటీ పరీక్షల పై అవగాహన కార్యక్రమం

**-కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వెంకటేశ్వర్లు**



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)ఎస్. కె. ఆర్ కళాశాలలో పోటీ పరీక్షలకు ఎలా ప్రిపేర్ కావాలి అనే అంశం పై వర్క్ షాప్లిస్థానిక ఎస్. కె. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం అనగా 04/09/2023 న ఉదయం 10 గంటలకు విద్యార్థులు పోటీ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి అనే అంశం మీద వర్క్ షాప్ నిర్వహించ బడునని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 1, 2 పరీక్షలు, పోలీస్ ఉద్యోగాలు, రైల్వే, మరియు బ్యాంక్ ఉద్యోగాల సాధన కొరకు పరీక్షల్లో ఎలాంటి మెళు కువలు పాటించాలని నిపుణ లైన అధ్యాపకులు చేత వర్క్ షాప్ నిర్వహిస్తున్నందున నిరుద్యోగులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. వర్క్ షాప్ కు హాజరు కావాలనుకునే పూర్వ, ప్రస్తుత విద్యార్థులు మరియు నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ కొరకు వర్క్ షాప్ కో ఆర్డినేటర్ డాక్టర్ గోవిందు సురేంద్ర, చరిత్ర అధ్యాపకులు 9866008662 ను సంప్రదించాలని తెలిపారు.

# మరపురాని మహానేత వైయస్సార్

**- ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**- వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైసిపి సీనియర్ నాయకులు బత్తిన విజయ్ కుమార్**





నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్ )వైఎస్సార్ అనే పదం వినగానే స్వచ్ఛమైన చిరునవ్వు మన కళ్ల ముందు సాక్షాత్కరిస్తుంది. నమస్తే అక్కయ్యా. నమస్తే చెల్లెమ్మా. నమస్తే తమ్ముడూ.. అని ఆప్యాయంగా పిలిచే పిలుపు మన చెవుల్లో ఎప్పటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంటుందని వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, వైఎస్ఆర్సిపి నాయకులు బత్తిన విజయ్ కుమార్ అన్నారు.అందుకే ఆ మహానేత చిరస్మరణీయుడు అని. ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఒక అడుగు వేస్తే.ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి నాలుగు అడుగులు వేస్తున్నారు అని అన్నారు.వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గూడూరు నియోజకవర్గం లోని చిట్టమూరు మండలం మల్లాం గ్రామంలోని హై స్కూల్ ప్రాంగణంలో ఆదివారం వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానిగా 2010 నుంచి దాదాపు 14 సంవత్సరాల ఆయన జయంతి ,వర్ధంతి లో ఎన్నో వందలసేవా కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. ఆరోగ్య సమస్యలకు సీనియర్ వైద్య నిపుణులైన అనుభవం గల స్పెషలిస్ట్ డాక్టర్ల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పరీక్షలను ఉచితముగా నిర్వహించి అవసరమైన వారికి ఉచితముగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరం నందు పేదలకు వైద్య సహాయం అవసరమైన వారికి అందిస్తామని, దీన్ని గూడూరు నియోజకవర్గం ప్రజలు, మల్లాం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైసీపీ సీనియర్ నాయకులు బత్తిన విజయ్ కుమార్,ముప్పాళ్ళ చంద్రమోహన్ రెడ్డి, అజీజ్ ఖాన్, సుభాన్ , దగ్గొలు సురేంద్రబాబు ,అహ్మద్ ,దాసరి భాస్కర్, రఘు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కుల వృత్తుల వారికి ప్రోత్సాహం



జగిత్యాల్ (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా కేంద్రం లో సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బి సి కుల వృత్తుల వారికి లక్ష రూపాయల ప్రోత్సాహకంలో భాగంగా98మందికి,మైనార్టీల కు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా లోన్స్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా పాల్గొని లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసి,జి వో 58 లో భాగంగా టి ఆర్ నగర్ కి చెందిన 40 మంది నిరుపేదలకు,రూరల్ మండలం కి చెందిన 8 మందికి ఇళ్ల స్థలం పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ,ఎమ్మెల్సీ ఎల్ రమణ .లైబ్రరీ ఛైర్మన్ డా.చంద్ర శేకర్ గౌడ్ .ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరసింహమూర్తి,మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్,జిల్లా బిసి సంక్షేమ అధికారి సాయి బాబా,కమిషనర్ అనిల్,కౌన్సిలర్ లు,అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## రోడ్లు పనులు పరిశీలించిన గూడూరు ఆర్డీవో



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) గూడూరు పట్టణంలో అసంపూర్తిగా ఉన్న ఆర్ఓబి పనులను, సిమెంట్ రోడ్లను, డ్రైనేజీ కాలువలను అధికారులు ప్రణాళిక బద్ధంగా వారం వారం సమీక్షించుకొని సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె వెంకట రమణారెడ్డి తెలిపిన విషయం తెలిసిందే. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో కిరణ్ కుమార్ శుక్రవారం గూడూరు మున్సిపాలిటీ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి సచివాలయానికి 20 లక్షలు మంజూరైన క్రమంలో ఇటీవల వాటికి సంబంధించి 124 పనులు మొదలవడం జరిగింది. అయితే ఈ పనులను గూడూరు ఆర్డీవో మరియు గూడూరు మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి అయినటువంటి ఎం కిరణ్ కుమార్ సంబంధిత పనులను పరిశీలించారు. 100 ( నాన్ టెండర్ ),24 (టెండర్) మొత్తం 124 పనులకు చెందిన 6 కోట్ల రూపాయలు నిధులు మంజూరైనయని, దానికి సంబంధించి నేడు సనత్ నగర్, మాయాబజార్ , ఈస్ట్ స్ట్రీట్( పూలతోట) తదితర వార్డుల లో పర్యటించి , పనులు జరుగుతున్న తీరుని పరిశీలించి, కాంట్రాక్టర్ లకు అధికారులకు తగు సూచనలు చేశామన్నారు. ఇప్పటి వరకు 24 పనులు ( రూ.2.28 కోట్లు ) పూర్తయినవని , 62 ప్రాసెస్ లో ఉన్నవని, 38 ప్రారంభం కావలసి వున్నదని తెలిపినారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు మునిసిపల్ సిబ్బంది హాజరయ్యారు.

## బోయిన్పల్లి మార్కెట్లో సెలక్షన్ గ్రేడ్ అధికారి వెంకటయ్య బాధ్యతలు

**ఏఎంసీ కార్యదర్శి ని కలిసిన మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్.**

**ఉన్నత శ్రేణి అధికారి కి శుభాకాంక్షలు తెలిపిన సోమ, తలసాని శంకర్ యాదవ్**



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు నూతన అధికారి సెలక్షన్ గ్రేడ్ అధికారి వెంకటయ్య బాధ్యతలు స్వీకరించారు.అదిలాబాద్ నుంచి వచ్చినట్లు సమాచారం.జిల్లా ఏఎంసీ లో చేసిన అపార అనుభవం ఉన్నది, కానీహైదరాబాద్ మహానగరం ఉన్నకొన్ని ఏఎంసీలకు జిల్లా ఏఎంసీ లకు తేడా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు, అదిగాక జిల్లాలో ఏసమస్య వచ్చినా నాలుగు విభాగాలతో సమన్వయం చేస్తూ రైతులు సమస్యలకు చెక్ పెడుతారు.నగరంలో ఉన్న ఏఎంసీ లో మాత్రం పాలకమండలి, అసోసియేషన్ని సంతృప్తి చేస్తే చాలు అన్ని సాఫీగా పనులు సాగుతాయి.లేని పక్షంలో గతం పునరావృతం అవుతే కథ మొదటికి వచ్చినట్లే అంటున్నారుమార్కెట్ వర్గాలు.ఈ రోజు బోయిన్పల్లి మార్కెట్ ఉన్నత శ్రేణి అధికారి వెంకటయ్య ని మర్యాదా పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన నూతనంగా సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్లఅసోసియేషన్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో కమిటీ గౌరవ అధ్యక్షుడు సోమదేవేందర్ రెడ్డి,ఆర్.వీ.సి చంద్రారెడ్డి, మిర్యాలశీను, శ్రీరాములు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి.

**ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి ఏంటో చూపిస్తా**

**బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఒక్కసారి అవకాశం ఇవ్వండిఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి ఏంటో చూపిస్తా అని ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శుక్ర వారం లక్ష్మా రెడ్డి కమ్యూనిటీ హాల్ లో మేకల హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొనగా బండారి లక్ష్మారెడ్డి కార్యకర్తలకు ఉద్దేశించి ప్రసంగించారు.మీకు అందరికీ అందుబాటులో వుంటా అని అందరినీ కలుపుకొని వెళ్తా అని ఏలాంటి గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల అందరూ నా కుటుంబ సభ్యులే అని అన్నారు.ఎన్నికల్లో తమ బిడ్డగా నన్ను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల మధు సుదన్ రెడ్డి, గోనె అర్జున్ రెడ్డి, కాయ హనుమంత్, రంగనాథ్ గౌడ్, జంగీర్, ప్రేమ్ సాగర్ రెడ్డి, ఇంద్ర రాణి, సలీం, జెట్ట సుధాకర్,మేకల వెంకట్ రెడ్డి, గోనె విద్యా సాగర్ రెడ్డి, గోనె ప్రభకర్ రెడ్డి, రాం చందర్ రెడ్డి ,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## భారత స్వతంత్ర వజ్రోత్సవాల ముగింపు వేడుకల్లో ముఖ్యమంత్రి కేసీఆర్

**- సీఎం కేసీఆర్ కు ఘన స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ గాంధీ**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్ లోని హెచ్.ఐ.సి.సి లో జరిగిన స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకల్లో శుక్రవారం ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు,మంత్రులు, ఎంపీలు,ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి వేడుకల్లో ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ను ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ ఘన స్వాగతం పలికారు.

## మీ అభిమానమే నన్ను ఈ స్థాయిలో నిలిపింది.

**- ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటా**

**- ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటా అని ఉప్పల్ సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పని చేస్తా అని ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు.రామంతపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జోష్న నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పార్టీ సీనియర్ నాయకుల ఆత్మీయ సమావేశంలో ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిపాల్గొన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనతి కాలంలోనే సీఎం కేసీఆర్ తనకు తగిన గుర్తింపును ఇవ్వడం తన పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. మీలాంటి వారి సహకారంతోనే నేను ఈ స్థాయికి వచ్చానని పేర్కొన్నారు.ఇప్పటివరకు చూపిన మీ ఆదరాభిమానాలు నాకు ఎల్లకాలం ఇవ్వాలని, మీ కోసం పోరాటం చేసేందుకు నాకు ఒక అవకాశం వచ్చిందని, ప్రభుత్వ సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వరరావు, రామంతపూర్ డివిజన్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ముందస్తు ఎన్నికలా... జమిలీ ఎన్నికలా..

దేశవ్యాప్తంగా రాజకీయాలు శరవేగంగా మారిపోతున్నాయి. ముందస్తు ఎన్నికలు వస్తాయని ప్రచారం జరుగుతున్న వేళ అనూహ్యంగా వన్ నేషన్ ? వన్ ఎలక్షన్ నినాదం తెరమీదకు వచ్చింది. ఎప్పుడు ఏమైనా జరగొచ్చన్న ఉద్దేశంతో అటు విపక్ష కూటమి ఇండియా కూడా ఎన్నికలకు సిద్ధమంటూ సవాల్ చేస్తోంది. ఉమ్మడి కార్యాచరణతో ఉద్యమాలు చేయడంతో పాటు? సీట్ల సర్దుబాటు చేసుకోవాలని కూటమి నిర్ణయించింది.దేశ రాజకీయాల్లోనూ అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నెల 18 నుంచి ప్రత్యేకంగా పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేసింది ప్రభుత్వం.పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల తేదీలను ప్రకటించిన తర్వాత ఢిల్లీలో ఓ రకమైన రాజకీయ వాతావరణం ఏర్పడింది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు అని కేంద్రం ప్రకటన చాలా మందిని ఆశ్చర్య పరిచింది. వెంటనే వన్ నేషన్ -వన్ ఎలక్షన్ తెరపైకి వచ్చింది. మాజీ రాష్ట్రపతి కోవింద్ ఆధ్వర్యంలో 18 మంది సభ్యులతో కమిటీ.. సెప్టెంబర్ 17వ తేదీలోపు నివేదిక ఇవ్వాలని ఆదేశం. దీనిపై ఢిల్లీతోపాటు దేశంలోని అన్ని రాజకీయ పార్టీల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. రామ్ నాథ్ కోవింద్ తో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా భేటీ అయ్యాడు. ఏం చర్చించారో తెలియదు కానీ.. బీజేపీ అనుకూల పక్షాలన్నీ జమలీ ఎన్నికలకుమద్దతుగామాట్లాడటం ప్రారంభించాయి. మోదీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉన్నతాధికారులకు కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. కేబినెట్ కార్యదర్శులు, వివిధ శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులు అందరూ ఢిల్లీలోనే ఉండాలని.. రాష్ట్రాల పర్యటనలు రద్దు చేసుకోవాలని.. మిగతా అన్ని పనులు రద్దు చేసుకుని వెంటనే ఢిల్లీకి వచ్చేయాలని ఆదేశించింది కేంద్రం. ప్రధాన మంత్రి కార్యాలయం అనుమతి లేకుండా ఏ శాఖ కార్యదర్శి ఢిల్లీ వదిలి వెళ్లరాదంటూ హుకూం జారీ చేసింది. ప్రత్యేక సమావేశాల్లో కీలక బిల్లులను తీసుకురానున్నందున అధికారులపై ఈ ఆంక్షలను విధించినట్లు తెలుస్తోంది. లోక్ సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రజాధనం ఆదా అవుతుందని.. ఎన్నికల నుంచి పరిపాలనా దృష్టిని అభివృద్ధిపై మళ్లించవచ్చని లా కమిషన్ ఇప్పటికే సూచించింది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల దేశం నిరంతరం ఎన్నికల మోడ్ లో ఉండకుండా నిరోధించవచ్చు. అందువల్ల పరిపాలన దృష్టి అభివృద్ధి పైనే ఉంటుందని లాకమిషన్ నివేదిక సూచించింది. కానీ ప్రస్తుత రాజ్యాంగ చట్టంలో వన్ నేషన్.. వన్ ఎలక్షన్ నిర్వహించడం సాధ్యం కాదని కూడా కమిషన్ నివేదికలో పేర్కొంది. ఇది జరగాలంటే రాజ్యాంగంలో సవరణ అవసరం అని తెలిపింది. అందుకే రాజ్యాంగ సవరణల బిల్లును ప్రవేశపెడతారని వార్తలు వస్తున్నాయి. అయితే జమిలీ ఎన్నికలు నిర్వహించాలంటే రాజ్యాంగంలో కనీసం ఐదు అధికరణలను సవరించాల్సి ఉంటుందని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో రాజ్యసభలో వెల్లడించారు. అయితే ఆ సవరణల కోసమే సెప్టెంబర్ 18 నుంచి 22 వరకు ఐదు రోజుల పాటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించనుందనే టాక్ వినిపిస్తోంది. ఈ సమావేశాల్లో రాజ్యాంగంలోని ఐదు అధికరణలను సవరించి..జమిలి బిల్లు తీసుకొచ్చే అవకాశాలున్నాయని ఎక్కువ మంది నమ్ముతున్నారు. ఈ ప్రకటన వచ్చిన కొద్ది గంటల్లోనే వన్ నేషన్ ? వన్ ఎలక్షన్ బిల్లు పెడతారంటూ వార్తలు హల్‌చల్ చేశాయి. ఇదంతా నిజమా? అబద్ధమా అంటూ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుండగానే మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం కమిటీ కూడా ఏర్పాటు చేసింది. దీంతో అంతటా ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. ముఖ్యమైన విషయాలు అంశాలు ఉన్నాయనే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేశామన్న కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి వ్యాఖ్యలు మరింత ఉత్కంఠ రేపుతున్నాయి. అటు జమిలి ఎన్నికలు వార్తలపై ఆయా పార్టీల నుంచి భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో ఓడిపోతామనే భయంతోనే బీజేపీ జమిలి జపం చేస్తుందన్నారు తెలంగాణ మంత్రి తలసాని. అటు వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఎలా సాధ్యమని ప్రశ్నించారు సీపీఐ నేతలు. రాజ్యాంగాన్ని ఇష్టం వచ్చినట్టు మార్చడానికివీల్లేదంటున్నారు సీపీఐ నేతఅటు ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశం ఉందంటున్న విపక్ష కూటమి.. సిద్ధమవుతోంది. ముంబైలో జరిగిన ఇండియా కూటమి కీలక నిర్ణయాలు తీసుకుంది. పలు కమిటీలు వేసిన ఇండియా కూటమి.. సాధ్యమైనంత త్వరగా సీట్లు సర్దుబాటు చేసుకోవాలని తీర్మానం చేసింది. ఇండియా కూటమి అంటే 60శాతం ప్రజలు అంటున్న రాహుల్ గాంధీ విజయంపై ధీమా వ్యక్తం చేశారు.మొత్తానికి దేశ రాజకీయాల్లో రాబోయే పార్లమెంట్ సమావేశాలు కీలకమలుపు కాబోతున్నాయా? ముందస్తు వచ్చినా సంచలనమే? వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు పెట్టినా అంతకుమించిన ప్రకంపనలే పుట్టిస్తాయనడంలో సందేహం లేదు. మరి ఏది నిజం కాబోతుంది?. కానీ కేంద్రం ఏం చేయాలనుకుంటే అది చేయగలుగుతుంది. ఎందుకంటే అధికారం కేంద్రం చేతుల్ల ?ఉంది. ఒక వేళ ప్రజావ్యతిరేకమైనా ఆమోదిస్తే బీజేపీ పెద్దలు మూల్యం చెల్లించుకుంటారు.

# అత్తివరద దర్శనం ..40ఏళ్లకోసారే ఎందుకంటే?





తమిళనాడులోని కాంచీపురం..! ఆలయాల నగరంగా ప్రసిద్ధి పొందిన పుణ్యప్రదేశం. వెయ్యికి పైగా దేవాలయాలున్న ఆధ్యాత్మిక ప్రాంతం. నిత్యం వేలాది మంది భక్తులు తరలి వస్తుంటారు. సాధారణంగానే సందడిగా కనిపించే కంచి...ఇప్పుడు మరింత కళ సంతరించుకుంది. భక్తుల సంఖ్య .. వేలు దాటి లక్షలకు చేరింది. కారణం.. దివ్య మంగళ స్వరూపమైన అత్తివరదరాజ స్వామి విగ్రహం...జలం వీడి జనంలోకి రావటమే..! 40 ఏళ్లకోసారి మాత్రమే కనిపించే ఈ అరుదైన దృశ్యం చూసేందుకు... భక్తులు దేశ నలుమూలల నుంచి కంచికి వరస కట్టారు. జీవితంలో ఒక్కసారైనా స్వామివారి తేజోమయమైన రూపం చూడాలని.. వేయి కళ్లతో నిరీక్షించిన వారంతా ఆలయానికి పోటెత్తారు. సినీ ప్రముఖులు, రాజకీయ నేతలు స్వామివారిని దర్శించుకుని తరించారు.

భక్తులకు వరాలు ఇవ్వడానికి దేవుడు దిగి వచ్చిన కథలు మనం విన్నాం. కానీ ఈయన చాలా ప్రత్యేకం. 40 ఏళ్ల ఎదురు చూపులకు తెర దించాడు. నీటి నుంచి పైకి వచ్చి మరీ అనుగ్రహిస్తున్నాడు. తమిళుల ఆరాధ్య దైవంగా, కోరిన కోర్కెలు తీర్చే దైవంగా కాంచీపురంలో కొలువైన వరదరాజ పెరుమాళ్ కథ ఇది.

**అంచనాలకు మించి పోటెత్తిన భక్తజనం :** వైకుంఠనాథుడైన శ్రీ మహావిష్ణువు చిద్విలాస మూర్తిగా వరాలనొసిగే వరదరాజ పెరుమాళ్ల ఆలయం మరోసారి అరుదైన ప్రదర్శనకు వేదికైంది. 40 సంవత్సరాలకు కేవలం 48 రోజులు మాత్రమే దర్శనమిచ్చే అనంతశయన మూర్తి దివ్య మంగళ విగ్రహం అత్తివరదరాజ స్వామిగా భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఈ తొమ్మిది అడుగుల దివ్య స్వరూపం తిలకించేందుకు రోజూ లక్షలాదిమంది తరలి వస్తున్నారు. జులై 1న ప్రారంభమైన అత్తివరదర్ వేడుకలు ఆగస్టు 17న ముగియనున్నాయి. దేశంలో జరిగే వివిధ ఉత్సవాలకు ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. అదే విధంగా ఆలయ కోనేటి గర్భంలో ఉండే స్వామి విగ్రహం 40 ఏళ్ల తర్వాత భక్తులకు దర్శనం ఇవ్వడమనేది అత్తివరదరాజ స్వామి ప్రత్యేకత. స్వామి వారి విగ్రహాన్ని పుష్కరిణి నుంచి బయటకు తీసుకొచ్చి పవళింపు సేవతో ఈ వేడుకలను ప్రారంభించారు. స్వామిని వీక్షించేందుకు దేశదేశాల నుంచి వస్తున్న లక్షలాది భక్తులతో కాంచీపురం భక్తజన క్షేత్రంగా మారింది. నిత్యం దైవస్మరణలో ఉండే ఈ మహా క్షేత్రంలో అనంత పద్మనాభుని దర్శనం ఎంతో పుణ్యమని భక్తుల విశ్వాసం.సినిమా తారలు మొదలుకొని గవర్నర్లు, మంత్రులు, సామాన్య భక్త జనం కాంచీపురానికి పోటెత్తారు. కాంచీపురం చరిత్రలో ఇంతటి పెద్ద జనసందోహం చూసి ఉండరు. ప్రభుత్వ వర్గాలు సైతం ఈ స్థాయిలో భక్తులు వస్తారని ఊహించలేదు. 48 రోజుల వ్యవధి ఉన్న ఉత్సవం కారణంగా సులభంగానే నిర్వహించవచ్చని ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం అంచనా వేశాయి. రోజురోజుకీ పెరిగిపోతున్న భక్తుల తాకిడిని చూసి ప్రభుత్వ వర్గాలే ఆశ్చర్యపోతుయాయి. అత్తివరదరాజస్వామిని ఇప్పటి వరకు కోటి మందికి పైగా దర్శించుకున్నారని ప్రభుత్వ అంచనా. 40 సంవత్సరాల తర్వాత కోనేటి నుంచి బయటకు వచ్చిన అత్తివరదరాజస్వామి 31 రోజులు శయన రూపంలోను 17 రోజులు స్థాన మూర్తిగా నిల్చొని దర్శనమిచ్చారు.

**బ్రిటిష్ వారు కూడా ఈయన భక్తులే..** దేశంలోని శ్రీ వైష్ణవ దివ్యక్షేత్రాల్లో కాంచీపురం ఒకటి. అక్కడి వైష్ణవాలయాల్లో ప్రసిద్ధి చెందింది వరదరాజ పెరుమాళ్ ఆలయం. వేఘవతి నది ఒడ్డున కొలువుదీరిన ఈ క్షేత్రానికి సంబంధించి ఎన్నో స్థల పురాణాలు ప్రచారంలో ఉన్నాయి. సాక్షాత్ బ్రహ్మదేవుడే ఈ శ్రీ అత్తి వరదరాజస్వామి విగ్రహాన్ని చెక్కించాడని, అందుకు దేవశిల్పి విశ్వకర్మ సహకరించాడని పురాణాలు చెబుతున్నాయి. అత్తి వరదరాజస్వామిని మహావిష్ణువు అవతారంగా భక్తుల విశ్వసిస్తుంటారు. స్థానికులు వరదరాజ పెరుమాళ్‌గా కొలుస్తుంటారు. ఈ స్వామి వారు...40 ఏళ్లకోసారి మాత్రమే దర్శనమివ్వటం వెనక ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి.దేశంలో మోక్షాన్ని ఇచ్చే నగరాలు ఏడు ఉన్నట్లు పురాణాలు పేర్కొంటాయి. ఆరు మోక్షపురులు ఉత్తర భారత దేశంలోనే ఉన్నాయి. అందులో ఒకే ఒక్క మోక్షపురి దక్షిణ భారతదేశంలో ఉంది. అదే కాంచీపురం. అలాంటి కాంచీపురంలోని ముఖ్యమైన ఆలయాల్లో వరదరాజ్ పెరుమాళ్ల ఆలయం ఒకటి. మూలవిరాట్టు అయిన విష్ణుమూర్తిని వరదరాజ స్వామిగా పిలుస్తారు. స్వామివారి దేవేరి పెరుందేవి. బ్రిటిష్ పాలకులు సైతం వరదరాజస్వామిపై భక్తి ప్రవత్తులు చాటుకున్నారు. బ్రిటిష్ గవర్నర్ జనరల్ రాబర్ట్ క్లైవ్ ఒకసారి అనారోగ్యం బారిన పడగా.. స్వామి వారిని వేడుకున్నాక సాంత్వన పొందారట. ఫలితంగా ఆయన, ఆయన భార్య వరదరాజ స్వామి భక్తులుగా మారి, స్వామివారికి కానుకలు, ఆభరణాలు సమర్పించారట. రాబర్ట్ క్లైవ్ 'మణికంఠిక' పేరుతో ఓ ఆభరణాన్ని ఇప్పటికీ స్వామి వారికి అలంకరిస్తుంటారు. అసలు ఈ అత్తివరదరాజ స్వామి ఎవరు? ఆయన 40 ఏళ్లకు ఒకసారి దర్శనం ఇవ్వడానికి గల కారణాలు ఏంటి? అని ఆరాతీస్తే పలు ఆసక్తి కరమైన విభిన్న కథనాలు స్థానికులు చెప్తారు. వాటిల్లో పురాణ కథనాలతో పాటు, చారిత్రక ఘట్టాలు ఉన్నాయి.

**తొలుత 60ఏళ్లకోసారే అవకాశం..** పురాణ కథనాల ప్రకారం కృతయుగంలో బ్రహ్మదేవుడు కంచిలో అశ్వమేధ యాగం చేశారట. యాగం నిర్విఘ్నంగా జరిగేలా విష్ణుమూర్తి కాపాడట. ఆయనే ప్రస్తుతం ఉన్న మూలవిరాట్టు అత్తివరదరాజ స్వామి పెరుమాళ్. విగ్రహం మొత్తం అత్తి కలపతో తయారు చేయడం వల్ల ఈ స్వామి వారికి అత్తివరదుడు అనే పేరు వచ్చింది. బ్రహ్మదేవుని యజ్ఞకుండం నుంచి కూడా మరో విష్ణుమూర్తి ఉద్భవించారట. ఆ విష్ణుమూర్తి దారు విగ్రహమై యజ్ఞం తాలూకూ ఉష్ణ తాపంతో ఉన్నారట. అందుకే అత్తి వరదరాజ స్వామి విగ్రహానికి ఎల్లప్పుడూ పన్నీటి అభిషేకం చేసేవారట. తనలోని ఉష్ణతాపం చల్లార్చేందుకు ఆలయ కోనేరులో ఉంచాల్సిందిగా స్వామివారు అర్చకులకు కలలో వచ్చి చెప్పారని, అందుకే వరదరాజ స్వామిని కోనేటిలో ఉంచుతారని ఒక కథ ప్రచారంలో ఉంది. మొదటి స్వామి వారిని 60 ఏళ్లకొకసారి దర్శనార్థం ఉంచేవారు. కొన్ని శతాబ్దాల పూర్వమే.. 40 సంవత్సరాలకు కుదించారని చెబుతారు. వరదరాజ స్వామి విగ్రహాన్ని అత్తిచెట్టు కాండం నుంచి తయారు చేయటం వల్ల ఆపేరు స్థిరపడిపోయిందనీ అంటుంటారు. అందుకే ఆ విగ్రహం ఎన్నో ఏళ్లు నీటిలో ఉన్నా చెక్కు చెదరదు.

**పెరుమాళ్‌ను మోస్తున్న గజగిరి..** ఈ ఆలయానికి సంబంధించి మరో స్థల పురాణం కూడా ప్రచారంలో ఉంది. బ్రహ్మదేవుడు ఒక యజ్ఞం ప్రారంభించి, ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు స్వామి వారి విగ్రహాన్ని తయారు చేయించి కంచిలో స్వయంగా ప్రతిష్ఠించారని అంటారు. ఈ స్వామి అగ్ని దేవుని స్వరూపం. బయట ఎక్కువ కాలం ఉండలేరు. స్వామికి నిత్యాభిషేకాలు తప్పనిసరి. 9 అడుగులు ఉండే విగ్రహాన్ని మధ్య యుగంలో దాడులు జరుగుతున్న వేళ వెండి పెట్టెలో అమర్చి దేవాలయానికి దగ్గర్లో ఉండే పుష్కరణిలో దాచిపెట్టాలని నిర్ణయించారు. ఆపై అదే దేవుని శిల్పాన్ని ఆలయంలో ప్రతిష్ఠించారు. ఈ ఆలయంలో మూలవిరాట్టు వరదరాజ పెరుమాళ్ పశ్చిమం వైపు, తాయారు పెరుందేవి తూర్పువైపు నిలబడినట్లు భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఆలయం ఉన్న కొండ ఏనుగు రూపంలో ఉంటుంది. పెరుమాళ్ మోస్తున్నందున ఈ కొండకు అత్తిగిరి కొండ అనే పేరు కూడా ఉంది. ఈ ఆలయంలో బంగారు, వెండి బల్లులు భక్తులకు దర్శనం ఇస్తున్నాయి. వీటన్నిటికీ మించిన మరో విశిష్టత ఇక్కడ ఉంది. ఆలయ ప్రాంగణంలోని అనంతసరస్సుగా పిలుచుకునే పుష్కరిణిలో మూడు మంటపాలు ఉన్నాయి. ఆరు స్తంభాలు, నాలుగు స్తంభాల మంటపాలతో పాటు శ్రీ కృష్ణుడి దివ్య విగ్రహం ప్రతిష్ఠించిన మంటపాలు ఉన్నాయి. అత్తివరదర్‌గా పిలుస్తున్నవరదరాజ స్వామి విగ్రహాన్ని వెండి పెట్టెలో పెట్టి నాలుగు స్తంభాల మంటపంలో నీటి అడుగు భాగాన భద్రపరిచారు. 40 ఏళ్లకొకసారి పుష్కరణిలోని నీటిని తోడేసి విగ్రహం ఉన్న పెట్టె బయటకు తీసి విగ్రహాన్ని శుభ్రం చేస్తారు. పూజల తర్వాత ఆ విగ్రహాన్ని వసంత మంటపంలో ఉంచుతారు. 48 రోజుల తర్వాత స్వామి వారి విగ్రహం తిరిగి వెండి పెట్టెలో పెట్టి పుష్కరిణిలోని నాలుగు కాళ్ల మంటపంలో ఉంచి నీటితో నింపేస్తారు.

**మత్స్యావతారం ఎత్తి..సోమకుడిని వధించి** స్వామివారి జలావాసంపై రకరకాల కథనాలు ఉన్నాయి. పూర్వం యుద్ధం జరిగే సమయంలో ఆలయాలకు, దేవతా విగ్రహాలకు తగిన రక్షణ ఉండేది కాదు. ఆలయంలోని మూల విరాట్టును రక్షించుకునేందుకు అర్చకులు ఇలా భూమిలో దాచారని.. ఆపద సమయం ముగిసిన తర్వాత ఆ విగ్రహం బయటకు తీసి పూజించేవారని చెబుతారు. అత్తివరదరాజ స్వామిని భూమిలోపల దాచే సమయంలో ఏర్పడ్డ గుంత పుష్కరిణిగా రూపాంతరం చెందిందని చరిత్ర చెబుతుంది. పురాణాలు మాత్రం యాగగుండం నుంచి అత్తివరదర్ పుట్టినట్లు చెబుతున్నాయి. మత్స్యావతారం ఎత్తి నీటిలో దాగివున్న సోమకుడిని వధించి వేదాలు కాపాడిన విష్ణువు కాంచీపురంలో అత్తివరదరాజ స్వామిగా నీటి కొలనులో విశ్రమిస్తాడని మరో పురాణ ప్రతీతి.

**విష్ణుకంచిలో కొలువైన అత్తివరదరాజ స్వామి** వైష్ణవులకు పరమ పవిత్రమైన 108 దివ్య క్షేత్రాల్లో అత్తివరదరాజ స్వామి ఆలయం ఒకటి . శ్రీరంగం, తిరుమల తరువాత కంచి శ్రీ వరద రాజ పెరుమాళ్ కోవెల అత్యంత పవిత్ర దర్శనీయ క్షేత్రం.ఈ 108 దివ్య తిరుపతుల్లో పదునాలుగు కంచిలోనే ఉండటం విశేషం. అందులో కొన్ని విష్ణు కంచిలో ఉండగా మరి కొన్ని శివకంచిలో ఉంటాయి. విష్ణు కంచిలోని ఈ వరద రాజ పెరుమాళ్ కోవెల...ఎంతో విశేష పౌరాణిక, చారిత్రక నేపథ్యం సంతరించుకుంది.

**రామానుజాచార్యుల నివాసమిదే!** వరదరాజ పెరుమాళ్ ఆలయాన్ని హస్తగిరి ఆలయం లేదా అత్తియురాన్ అంటారు. ఈ ఆలయం ఉన్న ప్రదేశాన్ని విష్ణు కంచి అని పిలుస్తారు. ఇక్కడే రామానుజాచార్యులు నివసించారని చెబుతారు. కృతయుగంలో బ్రహ్మ, త్రేతాయుగంలోగజేంద్రుడు, ద్వాపరయుగంలో బృహస్పతి, కలియుగంలో ఆదిశేషుడు, ఆల్వారులు, శ్రీరామానుజాచార్యులు, ఆదిశంకరులు ... ఈ స్వామిని సేవించారని పురాణాలు పేర్కొంటున్నాయి. మొత్తం 25 ఎకరాల్లో ఉండే ఈ ఆలయాన్ని మొదట కంచిని పాలించిన పల్లవ రాజు రెండో నంది వర్మ క్రీ.శ 8వ శతాబ్దంలో నిర్మించినట్లుగా తెలుస్తోంది. తర్వాత చోళరాజులు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశారని శాసనాలు తెలియజేస్తున్నాయి. మరెన్నో రాజవంశాలు ఆలయానికి తమ వంతు కర్తవ్యంగా సేవలందించాయి. విజయనగర రాజుల కాలంలోనే ఈ కోవెలలో ఎక్కువ నిర్మాణాలు జరిగి ప్రస్తుత రూపం సంతరించుకుంది. ఎన్నో తెలుగు, తమిళ, కన్నడ శాసనాలు ఇక్కడ కనిపిస్తాయి. మొత్తం మూడు ప్రాకారాలతో 32 ఉపాలయాలతో, 19 విమాన గోపురాలు 300 పై చిలుకు మంటపాలతో శోభాయమానంగా ఉంటుంది. అద్భుతమైన శిల్ప కళ ఈ ఆలయం సొంతం. ముఖ్యంగా అనంత పుష్కరిణి పక్కన ఉండే నూరు స్తంభాల మంటప శిల్ప శోభ వర్ణనాతీతం. ఒకే రాతిపై చెక్కిన గొలుసులు, కూర్మ సింహాసనానికి దిగువన అమర్చిన తిరిగే చక్రాలు, స్తంభాలకు చెక్కిన రామాయణ, మహాభారత సన్నివేశాలు మహాద్భుతంగా ఉంటాయి.

**ప్రమాదం నుంచి తప్పించుకోవడానికి నీటిలో...** చారిత్రక ఇతివృత్తాన్ని పరిశీలిస్తే 16శతాబ్దంలో ఈ వరద రాజస్వామి ప్రతిమకు గర్భగుడిలోనే పూజలు చేసేవారు. ముస్లిం పాలకులు వరుసపెట్టి కొన్ని ఆలయాల్లోని విగ్రహాలను ధ్వంసం చేయసాగారు. వారి బారి నుంచి కాపాటానికి స్వామివారి అర్చకులు ఆలయ కోనేరు అనంత సరస్పుష్కరిణిలో ఎవరికీ తెలియకుండా భద్రంగా దాచారట. ఆలయ నిర్వాహకులైన ధర్మకర్తలకు సైతం విగ్రహాన్ని ఎక్కడ దాచారో చెప్పలేదట. కొన్నేళ్ల తర్వాత పుష్కరిణిలో విగ్రహం దాచిన అర్చకులు మరణించారు. ముప్పు తొలగిన తర్వాత అప్పటి ఆలయ అర్చకులకు విగ్రహం దొరకలేదు. అందుకని గర్భగుడిలో మరో విగ్రహాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. ఆయనే ప్రస్తుత మూలవిరాట్ వరదరాజ స్వామి. స్వామి వారి దేవేరి పేరు పెరుందేవి. అంటే మహాలక్ష్మి అని అర్థం. ఆలయ కోనేరు పేరు అనంత సరస్. ఇది జీవ పుష్కరిణి. ఎప్పుడూ నీటితో కళకళాడుతూ ఉంటుంది. ఆలయ పుష్కరిణిలో నాలుగు కాళ్ల మండపం ఉంటుంది. మండపం కింద భాగంలో బిలం వంటి ప్రదేశంలో అత్తి వరదరాజ స్వామి 40 ఏళ్ల పాటు జలవాసం చేస్తారు. ఒకానొక సందర్భంగా నీరు పూర్తిగా ఇంకిపోయిందట. అప్పుడే కోనేటి గర్భంలో ఉన్న విగ్రహం బయటపడిందట. ఒకే ఆలయంలో ఇద్దరు మూలవిరాట్‌లు ఉండటం ఆగమశాస్త్రం ప్రకారం నిషిద్ధమట. అందుకే 40 ఏళ్లకోసారి కోనేటి నుంచి తీసి 48రోజుల పాటు భక్తుల సందర్శనార్థం బయటకు తీసే సంప్రదాయం మొదలైంది. అత్తి వరదరాజ స్వామిని 1783లో కోనేటి నుంచి వెలికి తీసినట్లు ఆలయంలో ఉన్న తెలుగు శాసనం చెబుతోంది. 40 ఏళ్లకోసారి దర్శనం ఏర్పాటు చేసే సంప్రదాయం 1854 నుంచి కొనసాగుతున్నట్లు అప్పటి వార్తా పత్రికల కథనాల ఆధారంగా తెలుస్తోంది. 1892, 1937, 1979 తర్వాత ఈ ఏడాదిలో మళ్లీ ఈ మహా క్రతువును నిర్వహించారు. 1977-78లో రాజగోపురం నిర్మాణ పనుల వల్ల ఈ క్రతువు రెండేళ్లు ఆలస్యమైంది. ఈ గుడికి సంబంధించి 362 రాత ప్రతులు లభించాయి. ఇందులో కొన్ని కాకతీయులు, తెలుగు చోళులకు చెందినవి కూడా ఉన్నాయి.

**దర్శనంపై కోర్టులో కేసులు......** శయన మూర్తిగా ఉన్న స్వామి యోగమూర్తిగా జ్ఞానం ప్రసాదిస్తారని, నిలువు మూర్తిగా భక్తుల కోర్కెలు తీరుస్తారని భావిస్తారు. అందుకే శయన మూర్తిగా ఉన్న స్వామివారిని రోజుకు లక్షమందికిపైగా దర్శించుకుంటారు. నిలువు మూర్తిగా దర్శనానికి ఉంచిన సమయంలో వారి సంఖ్య దాదాపు రెట్టింపయ్యింది. అత్తి వరదరాజ స్వామి దర్శనానికి సంబంధించి మద్రాసు హైకోర్టులో పలు దావాలు కూడా వేశారు. విదేశీ పాలకుల నుంచి కాపాడేందుకు స్వామి వారిని పుష్కరిణిలో దాచారని, ఇప్పుడు అలాంటి ప్రమాదం ఏమీ లేనందున 365 రోజులు స్వామి వారిని దర్శనానికి ఉంచాలని పిటిషన్ వేశారు. కేవలం 48 రోజులు సరిపోవని మరో 10 రోజులు పెంచాలని ఇంకో పిటిషన్ వేశారు. మతాచాచరాల విషయంలో జోక్యం తగదని, ప్రస్తుత సంప్రదాయాన్నే కొనసాగించాలని మద్రాసు హైకోర్టు అన్ని పిటిషన్లనూ తోసిపుచ్చింది. మళ్లీ స్వామివారిని దర్శించుకోవాలంటే 2059లోనే సాధ్యం.



## పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో సి. పి ఎస్ .రద్దు కొరకై వినూత్న నిరసన



మంథని( ప్రశ్న న్యూస్ ) పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు కర్రు సురేష్ ఆధ్వర్యంలో మంథని మండలంలో వినూత్నంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారి పిలుపు మేరకు మండలంలోని వివిధ పాఠశాల్లో ఒక చెట్టును నాటి ఆ చెట్టుకు రాఖీ కట్టి వృక్ష రక్షాబంధన్ నిర్వహించి మేము నాటే మొక్క పర్యావరణ హితం మీరు సి పి ఎస్ రద్దు చేసి పాతపెన్షన్ ఇవ్వాలనేది మా అందరి అభిమతం పర్యావరణ ప్రగతికి వృక్షం రక్ష ప్రతి ఉద్యోగ, ఉపాధ్యాయునికి పాతపెన్షన్ రక్ష వంటి నినాదాలు ఇస్తూ నల్ల బ్యాడ్జిలు ధరించి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మండల తహసీల్దార్ కు సి పి ఎస్ రద్దు కై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తేది 1-9-2004 నుండి అమలు చేస్తున్న నూతన సి పి ఎస్ విధానం ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిందని వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం సి పి ఎస్ రద్దుచేసి పాతపెన్షన్ పునరుద్ధరించి ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రఘు బాబు ,ఎర్రం రమేష్ రాష్ట్ర నాయకులు కానుగంటి శ్రీనివాస్ ,నాగరాజు జిల్లా నాయకులు సూర్య ప్రకాష్ .సంతోష్ ,ఉమా మహేష్ నాయకులు సతీష్ ,కుమారస్వామి ,ధనుంజయ్ ,శ్రీనివాస్ ,హనుమంత రావు ,లక్ష్మణ చారి స్వరూప ,రజిత ,భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్నా శేరిలింగంపల్లి కార్పొంటర్ రాగం నాగేందర్ యాదవ్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నల్లగండ్ల రవీందర్ రెడ్డి గార్డెన్స్ లో ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని శేరిలింగంపల్లి మండల్ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ కొరస్పాండెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే ఉపాధ్యాయుడి పేరుతో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం మన సంస్కృతిలో అంతర్భాగమైందన్నారు. స్వాతంత్ర్యనికి పూర్వం విద్య అందుబాటులో ఉండకపోవడం, ప్రజల మధ్యన అంతరాలు సృష్టించడం వంటి పరిణామాల నేపధ్యంలో చిన్న చిన్న దేశాలు కుడా భారతదేశం మీదకు దండయాత్ర కు వచ్చాయన్నారు. అంతే కాకుండా విద్య లేమితోటే దేశం పరాయిపాలకుల వశమైందన్నారు. అటువంటి సమయంలో ఉపాధ్యాయులు కేవలం తరగతి గదులకే పరిమితము కాకుండా స్వాతంత్ర్య సంగ్రామంలో వారు పోషించిన పాత్ర శ్లాఘనీయమైందని ఆయన కొనియాడారు. నాటి నుండి నేటి వరకు విద్యార్థులలో ప్రతిభను గుర్తించి వారిలో సృజనాత్మకను ఉపాధ్యాయులు వెలుగులోకి తెచ్చినందునే దేశం అద్భుతమైన పురోగతి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్రో సైంటిస్ట్ రఘునందన్ రావు, ఎన్ ఆర్ యస్ సి శ్రీనివాస్ రావు, రమణి సైంటిస్ట్ %ఀ% ఎన్ ఆర్ యస్ సి బిజ్జం వెంకటేశ్వర రెడ్డి, వెంకట రెడ్డి, టి ఆర్ యస్ ఏం ఏ జనరల్ సెక్రెటరీ ఎస్ ఎన్ రెడ్డి , టి ఆర్ యస్ ఏం ఏ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె అనిల్ కుమార్,ప్రెసిడెంట్ జి నారాయణ రెడ్డి, జనరల్ సెక్రటరీ ఏ భరత్ గౌడ్, సన్ షైన్ స్కూల్ డైరెక్టర్ పవన్ కుమార్, ట్రెజరర్ మీనేందర్ రావు, ఆచార్య, శ్రీనివాస్ శంకర్, డైరెక్టర్ ప్లానిటరీ సొసైటీ ఆఫ్ ఇండియా ఎన్ రఘునందన్ కుమార్,అబ్దుల్ రెహమాన్, భీష్మ రెడ్డి,బ్రహ్మకుమారిస్ బి.కె వసంత లక్ష్మి, సన్ షైన్ గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- కర్ణాటక మాజీ మంత్రి మునిరత్నం నాయుడు**




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి లోని ఎస్.ఆర్. కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన గచ్చిబౌలి డివిజన్ శక్తి కేంద్రాల ఇన్చార్జిలు,బూత్ అధ్యక్షుల సమావేశంలో కర్ణాటక మాజీ మంత్రి,ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్ర రావులతో కలిసి ముఖ్యఅతిథిగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్ణాటక మాజీ మంత్రి,ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ నీళ్లు,నిధులు, నియామకాలు సాధిస్తామని చెప్పి కేసీఆర్ అధికారంలోకి వచ్చారని, నేడు వాటిని తుంగలో తొక్కారని ఆరోపించారు. దళిత బంధు పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని,గిరిజన బంధు లేదని,మూడెకరాలు లేదన్నారు. గిరిజనులు ఆడపిల్లలను అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజల కన్న కలలు కల్లలు చేశారని,అబద్ధాలతో కాలయాపన చేస్తున్నారన్నారు. కెసిఆర్ కుటుంబ,అవినీతి పాలన అంతమొందించేందుకు, అధికారమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధి లోనీ ప్రతి పోలింగ్ బూత్,కమిటీ,శక్తి కేంద్రాలను మరింత పటిష్టం చేయాలన్నారు. కెసిఆర్ పాలన తో విసిగిపోయారని,ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. అందుకే రాష్ట్రంలో బిఆర్ఎస్ కు ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగిన బిజెపి వైపు ప్రజలంతా చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు,బూత్ ఇంచార్జిలు,బూత్ కమిటీ అధ్యక్షులు,శక్తి కేంద్రల ఇంచార్జిలు,డివిజన్ నాయకులు,బీజేవైఎం నాయకులు, యువ మోర్చా నాయకులు , మహిళా మోర్చా నాయకులు , కిసాన్ మోర్చా నాయకులు , ఎస్సీ మోర్చా నాయకులు ,ఎస్టి మోర్చా నాయకులు, మహిళా నాయకులు,కార్యకర్తలు,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# లోన్ యాప్స్ తో లోనిగ ఫీల్ అయ్యి తిరిగిరాని లోకాలకు నగరజీవి



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ మహానగరంలోయువత ఉన్నత చదువులు చదివిన తగ్గట్టు ఉద్యోగాలు దొరకకపోవడం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొంతమంది అర్హత పక్కకు పెట్టి చిరుద్యోగాలతో బక్కచిక్కిన బ్రతుకులకు ఆసరాగా ఉంటుందని పనులు చేసుకుంటున్నారు. మరి కొంతమంది యువతమాత్రం మారకద్రవ్యాలకు దగ్గరైకన్నవాళ్లనిదూరం చేసుకుంటూ కటకటాలకు దగ్గరౌతున్నారు. అసలు ప్రభుత్వాలుయువతకుఉపాధి అవకాశాలు కల్పించడంలో వైఫల్యం చెందినట్లునిపుణులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. పాలకుల తప్పిదాలు ఎంతో మంది యువ కిశోరాలు నేల రాలుతున్నాయి. కారణం రాజ్యాంగం కల్పించిన ఓటునుసద్వినియోగం చేసుకోకపోవడం అంటున్నారు మేధావులు. ఓ నిరుపేద కుటుంబంలో ఓయువకుడు తీసుకున్ననిర్ణయం (క్షినికావేశం)ఆ కుటుంబాన్ని తీరన శోకసంద్రంలో కి మునిగిపోయారు .

నిన్న శుక్రవారం రాజేంద్ర నగర్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మారుతి నగర్ లో నివాసం ఉంటున్న సాఫ్ట్వేర్ ఉద్యోగి రామచంద్రరావు సెల్ఫ్ వీడియో తీసుకొనిఆత్మహత్య కు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకుయుద్ధప్రాతిపదికన సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు రామచంద్రరావు ఆత్మహత్యను పరిశీలించి , అతనికి సంబంధించిన ఫోన్ పరిశీలిస్తే ఆత్మహత్య కు కారణాలు వెలుగులోకి వచ్చా యి. సమాజంలో పేరుకే సాఫ్ట్వేర్ ఉద్యోగి, ఎలాంటి ఉద్యోగం లేక నానా ఇబ్బందులుపడుతు న్న తనకు లోన్ యాప్స్ ద్వారా ఋణం తీసుకోవడం వల్లతిరిగికట్టలేక పోతున్న, అలాగే తన కుటుంబానికి న్యాయం చేయలేక పోతున్నందుకు చాలాబాధగా ఉంది. నా మరణాంతరం లోన్ యాప్స్ వల్ల ఏమైనా సమస్యలు ఉత్పన్నం కాకుండాఅధికారులు సహకరించాలని, ఆర్థిక ఇబ్బందులు కారణంగా కుటుంబం ఋణం తీర్చడం కష్టమని రామచంద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు. అదిగాక తాను మరణాంతరం శరీరంలో ఉన్న ఆర్గాన్స్ ముఖ్యమైన భాగాలు సమాజంలో ఎవరికైనా ఉపయోగపడుతే చాలని వైద్యులు విజ్ఞప్తి చేశాడు రామ. తాను చనిపోతూ తీసుకున్న సెల్ఫ్ వీడియో ని అత్తాపూర్ పోలీసులు ప్రామాణికంగాతీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిమనం సాధించుకున్న గొప్ప తెలంగాణ రాష్ట్రం. నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ రోడ్లెక్కి పదిహేను వందల మంది ప్రాణాలు అర్పిస్తే కానీ రాని తెలంగాణ, ఇప్పుడు వచ్చిన తర్వాత కూడా అదే గోస,ఎక్కడ ఉద్యోగాలు, సొంత తెలివి తేటలతో కాళ్లపై నుంచుందాం అన్న"బిసి"ఎస్సీ "కార్పొరేషన్ లో ఏవి నిధులు. నగరం విస్తరిస్తుంది, కానీ బతుకులు మాత్రం కాటికి కాళ్ళు చాపుతున్నాయి. ఇప్పటికైనాపాలకులు మేలుకో పోతే యువత ఆగం అయితది.

# తెలంగాణ ఎన్నికలు వాయిదా .?

- **ఈ నెల 18 నుండి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు**
- **ప్రధానంగా మూడు కీలక బిల్లులు ప్రవేశపెట్టే యోచన**
- **యూసీసీ, మహిళాబిల్లు, జమిలీ ఎన్నికల బిల్లులు ఆమోధించుకునే ప్రణాళికలు**
- **వచ్చే డిసెంబర్ లో జరగనున్న తెలంగాణతో పాటు 4 రాష్ట్రాల ఎన్నికలు వాయిదా పడనున్నాయా.?**
- **పార్లమెంట్ ఎన్నికలపై నెలకొన్న ఉత్కంట**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జాతీయ రాజకీయాల్లో సంచలనం చోటుచేసుకోబోతుంది. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలతో ప్రధాని మోదీ ఆపరేషన్ -2024 ప్రారంభించారు. తమకు అనుకూలంగా పరిణామాలను మలచుకొనేందుకు మాస్టర్ ప్లాన్ సిద్దం చేస్తున్నారు. ఇందుకోసం ఈ ప్రత్యేక సమావేశాల్లో ఒన్ నేషన్ - ఒన్ ఎలక్షన్ బిల్లు ఆమోదానికి అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే, తెలంగాణతో సహా అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు పార్లమెంట్ ఎన్నికలతో పాటే జరిగే అవకాశం కనిపిస్తోంది.

### మోదీ కొత్త లెక్కలు..

ప్రధాని మోదీ హ్యాట్రిక్ విజయం కోసం కొత్త అడుగులు వేస్తున్నారు. ఈ నెల 18 నుంచి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల నిర్వహణకు నిర్ణయించారు. అధికారికంగా ప్రభుత్వం నుంచి ఈ సమావేశాల అజెండా బయటకు రాక పోయినను మూడు కీలక బిల్లుల ఆమోదం కోసమేనే ప్రచారం సాగుతోంది. అందులో యూసీసీ బిల్లు, మహిళా బిల్లుతో పాటుగా జమిలి ఎన్నికల పైనా నిర్ణయం ఉంటుందని చెబుతున్నారు. జమిలి ఎన్నికల వెనుక భారీ ప్రణాళిక కనిపిస్తోంది. ఒన్ నేషన్ - ఒన్ ఎలక్షన్ లక్ష్యంగా రాజ్యంగ సవరణకు సిద్దం అవుతోంది. దీని ద్వారా పార్లమెంట్ తో పాటు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలనేది అసలు లక్ష్యం. ఈ ప్రతిపాదన పార్లమెంట్ ముందుకు వస్తే ఈ ఏడాది డిసెంబర్ లో ఎన్నికలు జరిగే అయిదు రాష్ట్రాల్లోను ఎన్నికల నిర్వహణ ఆలస్యం అవుతందనే అంచనాలు వ్యక్తం అవుతున్నాయి. ఒన్ నేషన్ - ఒన్ ఎలక్షన్ వచ్చే డిసెంబర్ లో తెలంగాణతో సహా మధ్యప్రదేశ్, చత్తీస్ ఘడ్, రాజస్థాన్, మిజోరాం రాష్ట్రాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇప్పుడు కేంద్రం జమిలి ఎన్నికల దిశగా పార్లమెంట్ లో బిల్లు లేదా రాజ్యంగ సవరణలు చేస్తే ఈ అయిదు రాష్ట్రాల ఎన్నికల నిర్వహణపైన ప్రభావం పడే అవకాశం ఉంది. రాష్ట్రాల్లో అసెంబ్లీ గడవు ముగిసే సమయానికి కొత్త సభ్యులతో సభ కొలువు తీరాల్సి ఉంది. అదే సమయంలో ఎన్నికల సంఘానికి ఎన్నికల నిర్వహణలో ప్రత్యేక అధికారాలు ఉన్నాయి. పార్లమెంట్ లో నిర్ణయం జరిగితే ఈ అయిదు రాష్ట్రాల ఎన్నికలు లోక్ సభ ఎన్నికలతో పాటుగా జరిగే అవకాశం ఉందనే విశ్లేషణలు మొదలయ్యాయి. ఇదే సమయంలో మార్చిలో ఆంధ్ర ప్రదేశ్, ఒడిశా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో పార్లమెంట్ తో పాటుగానే ఎన్నికలు జరగనున్నాయి.




### పార్లమెంట్ సమావేశాలపై ఉత్కంఠ..

ఇక, 2024 ద్వితీయార్ధంలో మహారాష్ట్ర, హర్యానా, జార?ండ్ కు అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. ప్రస్తుతం కేంద్రం జమ్ము కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ పైన కసరత్తు చేస్తోంది. దీంతో, మహారాష్ట్ర, హర్యానా, జార?ండ్ ఎన్నికలను ముందుగానే లోక్ సభ ఎన్నికలతో పాటుగా నిర్వహించేలా ఆలోచన చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. కేంద్రం ప్లాను అనుకున్నది అనుకున్నట్లుగా అమలు చేస్తే లోక్ సభతో పాటుగా 12 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. దీనికి సంబంధించి సాధ్యా సాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రామ్ నాద్ కోవింద్ ఆధ్వర్యంలో 16 మందితో కేంద్రం కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ నివేదిక ఇవ్వనుంది. దీంతో, ఈ నెల 18 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో తీసుకొనే నిర్ణయాలకు అనుగుణంగా తెలంగాణతో సహా అయిదు రాష్ట్రాల ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం జరుగుతాయా, లేక ఆలస్యం అవుతాయా అనేది స్పష్టత రానుంది.

## కౌలు రైతులకు వైఎస్సార్ రైతు భరోసా క్రింద అర్హులైన 9,521 మందికి రూ.7.14 కోట్లు జమ

**నంద్యాల** దేశంలో ఎక్కడా లేనివిధంగా కౌలు రైతులు, దేవాదాయ భూములు సాగు చేసుకునే రైతులకు వరుసగా ఐదవ ఏడాది మొదటి విడతగా జిల్లాలో వైఎస్సార్ రైతు భరోసా క్రింద అర్హులైన 9,521 మందికి రూ.7.14 కోట్లు జమ చేశామని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వర్చువల్ ద్వారా తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి కౌలు రైతులకు వైయస్సార్ రైతు భరోసా కింద ఆర్థిక సహాయాన్ని జమ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, మార్క్ ఫెడ్ చైర్మన్ పి.పి నాగిరెడ్డి, కేడీసీసీ బ్యాంక్ ఛైర్పర్సన్ ఎస్వీ.విజయ మహేశ్వరి, ఏపియస్పిడీసిఎల్ డైరెక్టర్ శశికళా రెడ్డి, నంద్యాల ఎంపిపి ప్రభాకర్, జెడ్పీటీసీ గోకుల్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ వరుసగా ఐదో ఎడాది మొదటి విడతగా కౌలు రైతులకు వైయస్సార్ రైతు భరోసా క్రింద అర్హులైన 9,521 మంది రైతన్నలకు రూ.7.14 కోట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి జమ చేశారన్నారు. అలాగే ఈ ఏడాది జూన్ మాసం 7, 8 తేదీలలో కురిసిన భారీ వర్షానికి 504 హెక్టార్లలో పంట నష్టపోయిన 805 మంది రైతులకు ఇన్పుట్ సబ్సిడీ క్రింద రూ.1.26 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. దీంతోపాటు ఈ క్రాఫ్ బుకింగ్, పంటల భీమా ప్రీమియం, వైయస్సార్ యంత్ర సేవ పథకం కింద పరికరాలు, నాణ్యమైన విత్తన సరఫరా, సీడ్ విలేజ్ ప్రోగ్రాం తదితర కార్యక్రమాల లబ్ధిని కూడా రైతులకు అందిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో కౌలు రైతులకు కూడా పెద్ద ఎత్తున రైతు భరోసా ఆర్థిక లబ్దిని రాష్ట్ర ముఖ్యమంత్రి చేకూరుస్తున్నారన్నారు. అటవీ భూములు సాగు చేసుకునే రైతులకు కూడా రైతు భరోసా సహాయాన్ని అందిస్తున్నామన్నారు. ఈ ఏడాది జిల్లాలో 20వేల మంది కాలు రైతులకు సిసిఆర్సి కార్డ్స్ ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు. పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ రైతు భరోసా అనేది రాష్ట్ర ప్రభుత్వం రూ.7500, కేంద్ర ప్రభుత్వం రూ.6000 విరాళంగా ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధితో కలిపి సంవత్సరానికి 13,500 రూపాయల మొత్తాన్ని మూడు విడతలుగా ప్రతి సంవత్సరం రైతులకు అందచేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని 9,521అర్హులైన కౌలు రైతులకు రూ.7.14 కోట్లు జమ చేశారన్నారు. అలాగే వర్షాలకు దెబ్బతిన్న ఉద్యాన పంట రైతులకు ఇన్పుట్ సబ్సిడీ క్రింద అర్హులైన 805 మందికి రూ.1.26 కోట్లు జమ చేశారన్నారు. ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మాట్లాడుతూ రైతుల కష్టాలు తీర్చాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు భరోసా కింద అర్హులైన ప్రతి రైతన్నకు ఆర్థిక లబ్ధిని చేకూరుస్తున్నారు. పి యం కిసాన్ తో సంబంధం లేకుండా ఎన్ని సాంకేతిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కౌలు రైతులకు కూడా రైతు భరోసా సహాయాన్ని అందజేస్తున్నారన్నారు. గతంలో లోను తీసుకుంటే తప్ప భీమా ప్రీమియం వర్తించేది కాదని... ప్రస్తుతం రైతు చెల్లించాల్సిన బీమా ప్రీమియం మొత్తాన్ని కూడా ప్రభుత్వమే చెల్లించి పంట నష్టపోయిన రైతన్నలకు ఇన్పుట్ సబ్సిడీ అందజేస్తుందన్నారు. అనంతరం కౌలు రైతు సోదరులకు రైతు భరోసా, పంట నష్టపోయిన రైతన్నలకు ఇన్పుట్ సబ్సిడీ మొత్తాల చెక్కును అందచేశారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన అధిక ధరలు తగ్గించాలి

**- గిరిజన స్పెషల్ డిఎస్సి ప్రకటించాలి - పి. బాలదేవ్**

**అరకులోయ** కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న భారాలు పెంచిన అధిక ధరలు తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అరకులోయ మండల కేంద్ర సచివాలయంలో నిరసన తెలియజేస్తూ పెంచిన కరెంటు బిల్లులు దగ్ధం చేశారు సిపిఎం పార్టీ నాయకులు పి బాలదేవ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు మోపుతూ అధిక ధరలు పెంచుతూ సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్నారని కరెంటు ధర ప్రతి నెల కస్టమర్ చార్జీలు ఫిక్స్ చార్జీలు ఎస్టాబ్లిష్మెంట్ చార్జీలు పేరుతో పెంచుతున్నారని నిత్యవసర సరుకులు పప్పు ధాన్యాలు కాయ కూరలు ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని వంట గ్యాస్ ధర450 నుండి 1250 రూపాయలకు పెంచి 200 రూపాయలు తగ్గించమని గొప్పలు చెబుతున్న బిజెపి ప్రభుత్వం ఎన్నికల జిమ్మిక్కు ప్రజలకు మభ్యపెట్టి మోసం చేయడమేనని జీవో నెంబర్ 3 రిజర్వేషన్ పునరుద్ధరణ చేసి ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేయాలని ఆదివాసి ఉద్యోగ ఉపాధ్యాయ నియమకం ప్రమోషన్లు స్థానిక ఆదివాసి యువతకు వందశాతం రిజర్వేషన్ ఇవ్వాలని జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలని సుప్రీంకోర్టులో 17 రివ్యూ పిటిషన్లు ఉన్నప్పటికీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పాడేరు ఐటిడిఏ పరిధిలో గిరిజన గురుకులం విద్యాశాఖ ఆరోగ్యశాఖలో గిరిజన నేతరులతో సుమారు 2000 పోస్టులు భర్తీ చేయడం దుర్మార్గమని క్షణమే రద్దు చేయాలని ఇప్పటికే ఆదివాసి యువత బీఈడీ డైట్ ఇంజనీరింగ్ మొదలైన ఉన్నత ఉద్యోగ అర్హత కలిగిన ఆదివాసి యువతకు గిరిజన స్పెషల్ డిఎస్సి ఇతర ప్రభుత్వ నోటిఫికేషన్లు తక్షణమే జారీ చేయాలని డిమాండ్ చేశారు. పెదలడు పంచాయతీ మూడు సచివాలయ పరిధిలో ప్రతిరోజు మంచినీటి సరఫరా చేయాలని వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సిసి రోడ్లు డ్రైనేజీ తక్షణమే నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జగన్నాథం మగ్గన్న హరి రాము సహదేవ్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను కన్నీరు పెట్టిస్తున్నా టమాట..

**హైదరాబాద్ :** ఓడలు బండ్లు అవుతాయి.. బండ్లు ఓడలు అవుతాయని కొందరు అంటుంటారు. ఇది మనుషులకే కాకుండా కూరగాయలకు కూడా వర్తిస్తుందని ప్రస్తుతం కొందరు చర్చించుకుంటున్నారు. మొన్నటి వరకు కాసులు పలికించిన టమోటా.. ఇప్పుడు రైతులకు కన్నీళు తెప్పిస్తోంది. 30 రోజుల కిందటి వరకు కిలో టమోటా రూ.300కి పైగా పలికింది. కానీ ప్రస్తుతం ఒక్కసారిగా టమోటా ధరలు పాతాళానికి పడిపోయాయి. ఏపీలోని మదనపల్లి మార్కెట్లో కిలో టమోటా కేవలం రూ.9గా పలుకుతుండటంతో రైతులు లబోదిబోమంటున్నారు. టమోటాలతో కోటీశ్వరులు అయిన కొందరు రైతులను చూసి ఆనందించిన వారికి ఇప్పుడు తాజా పరిస్థితులు ఆవేదనకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా వారం రోజుల వ్యవధిలోనే టమోటా ధరలు భారీగా పతనం అయ్యాయి. ఉత్తరాది రాష్ట్రాలలో డిమాండ్ క్షీణించడం, అంతేకాకుండా పొరుగున ఉన్న నేపాల్ నుంచి టమోటాల దిగుమతి వంటి అంశాల నేపథ్యంలో టమోటా ధరలు ఒక్కసారిగా ఆకస్మికంగా తగ్గాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఎమ్మెల్యే ఏమిటి ఘోరం

**సీతా లాజిస్టిక్స్ లో సిత్రాలు సుడతరమా**
- **గాలి నింపి కాసులు వసూలు చేస్తున్న బోయిన్పల్లి**
- **మార్కెట్ పెట్రోల్ పంపు. - బోయిన్పల్లి మార్కెట్ పంపులో**
- **అంతా అవినీతి,చోర్ బంక్ అంటూ కస్టమర్ ఆవేదన.**
- **మూడొందల పెట్రోల్ పోస్తే, ట్యాంక్ నుంచి రెండొందలు రాలేదు.**
- **సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న మార్కెట్ పంపు అవినీతి భాగవతం..**
- **ఆయిల్ కార్పొరేషన్, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదుచేస్తానంటున్న బాధితులు.**
- **మేనేజర్ సమాచారం తో ఎంట్రీ అయిన పోలీసులు**




కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు ని ఆనుకొని ఉన్న పెట్రోల్పంపు లో నెలకొకసారివినియోగదారులకు పంపు సిబ్బందికి గలాటా.గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్హయాంలో బోయిన్పల్లి మార్కెట్ యార్డు కు చెందిన స్థలంలో కొంతభాగం సీతా లాజిస్టిక్స్ పేరుతో 33 ఏండ్లు లీజుకు అందజేశారు.ఇందంతా బాగుంది కానీ,లీజ్ ఆస్తి ఇతరులకు బదిలీ పై మార్కెట్ వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.సాక్ష్యత్తూబిఆరెఎస్ ఎమ్మెల్యే కొనుగోలు చేసినట్లు సమాచారం.మూడెళ్లక్రితం చేతులు మారిన సీతా లాజిస్టిక్స్ పెట్రోల్ పంపు అప్పటి నుంచి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి.ప్రభుత్వం మాది అన్న అహంకారంతో అడిగేవాడు లేడంటు , బోయిన్పల్లి మార్కెట్లో విధులు నిర్వహించే సిబ్బంది, మార్కెట్ యార్డు కి వచ్చిపోయే సంఖ్య సగటున రోజుకు పది వేల మంది ఎంత మంది ఏ మోతాదులో వారి వాహనంలో ఇంధనం పోసుకుంటున్నారో తెలియదు కానీ, మూడో వంతులు పెట్రోల్ ఒక వంతు గాలితో సరిపెడుతున్న సీతా లాజిస్టిక్స్ సిబ్బంది ఎవరు ఆదేశాలతో ఈ నిర్వకానికి తెర లేపారో త్వరలో బయట పెడుతాం అంటున్నారు బోయిన్పల్లి డివిజన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నర్సింహా మాదిగ.సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు నుంచి ఎటువంటి అనుమతులులేకుండా నిర్మాణాలుఇష్టానుసారంగా నిర్మిస్తుడడంతో బోయిన్పల్లి మార్కెట్ యార్డు ఉన్నత శ్రేణి అధికారి పంపు యాజిమానిని వివరణ కోరగా ఇప్పటి వరకు సమాధానం లేదు.మార్కెట్ అనుకొని రహదారి పై ఉన్న ఈ పెట్రోల్ పంపు వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వెదజల్లుతుంది.అయిన కూడాబంక్ యాజిమానికి కక్కుర్తి తోవాహనదారులకు చుక్కలు చూపిస్తున్నారు.ఒకసారి ఇంధనం బదులు నీళ్ళు వాహనం ట్యాంక్ లో పోస్తారు,మరోసారి పెట్రోల్ పోస్తామని,ఇంధనం పోయకుండా డబ్బులు కాజేస్తారు,అదే సీతా లాజిస్టిక్స్ నిర్వాకం.ఆగస్టు 29రాత్రి బోయిన్పల్లి మార్కెట్ ఆనుకొని ఉన్న అంజయ్య నగర్ వాసి తన వాహనంలో ఇంధనంఅయిపోయిన కారణంగా యార్డు వద్ద ఉన్న సీతా లాజిస్టిక్స్ పెట్రోల్ పంపు లో వంద రూపాయలు పెట్రోల్ అడుగగా బంక్ సిబ్బంది మాత్రం పొరపాటున మూడు వందలరూపాయల ఇంధనాన్ని ద్విచక్రవాహనంలోపోశాడు.విషయం గమనించిన వినియోగదారుడు ఇదేంటే,మూడోందలు పోస్తవేంటి అని ప్రశ్నించారు.చేసేది ఏమీ లేకపంపు సిబ్బంది వాహనం నుంచి పోసిన పెట్రోల్ ని తిరిగి తీదాం అంటే ఆ వాహనం లో రెండొందలు మించి రావడం లేదు.విషయం తెలుసుకున్నవి నియోగదారుడు సిబ్బందిని నిలదీశారు.సమాధానం లేదు, కాయ కష్టం చేసుకునే వారే వీరి టార్గెట్ అంటూ,చేసేది ఏమీ లేక తన లాగ ఎవ్వరూమోసపోవద్దని సోషల్ మీడియాలోసీతా లాజిస్టిక్స్ నిర్వాకం గురించికుండ బద్దలు కొట్టెటట్లు(సోషల్ మీడియా, ఫేస్ బుక్)ప్రజలకు వివరించాడు.సాంకేతికమాధ్యమాల్లో చెక్కర్లు కొడుతున్న విషయాన్నిగమనించిన పెట్రోల్ పంపుమేనేజర్ తిరుమల గిరి పోలీసులకు సమాచారం అందజేసినట్లు సమాచారం.ఏదేమైనా బోయిన్పల్లి మార్కెట్ యార్డు పక్కనున్న పెట్రోల్ బంక్ఎప్పుడూ హాట్ టాపిక్గా నిలువడం అనవాయితీ గామారిందని చెప్పకనే చెబుతున్నాయి కొన్ని సంఘటనలు.బిఆరెఎస్ ఎమ్మెల్యే దని అడిగేవాడు లేడని రెచ్చిపోతున్నారు పంపుసిబ్బంది.అంజయ్యనగర్ నివాసి పెట్రోల్ బంక్ యాజిమానినివదిలే ప్రసక్తే లేదని, ఆయిల్ కార్పొరేషన్ విజిలెన్స్ అధికారులు మెయిల్ ద్వారాసమాచారం అందిస్తామని, ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతే డివిజనల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తామంటున్నారు వినియోగదారులు.ఇప్పటికైనబిఆరెఎస్ ఎమ్మెల్యే జరిగిన సంఘటన పై స్పందించి వినియోగదారులకు తగు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.అలాగే పెట్రోల్ పంపు సిబ్బంది దురుసుతనంపై మేనేజర్ తో చర్చించాలని డిమాండ్ చేస్తున్నారు స్థానికులు

## మైనర్ డ్రైవింగ్ చట్ట ప్రకారం నేరం

- **మైనర్లకు వాహనాలు ఇస్తున్న తల్లిదండ్రులపై చట్ట ప్రకారం కేసులు**
- **జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**
- **గడిచిన 8 నెలలో మైనర్ డ్రైవింగ్ చేసే వారిపై 5432 ఈ- చలన్స్,12 మంది తల్లిదండ్రులపై కేసులు**



**జగిత్యాల :** మైనర్ డ్రైవింగ్ చేసే వారిపై, మైనర్లకు వాహనాలు ఇస్తున్న తల్లిదండ్రులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ హెచ్చరించారు..జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక శ్రద్ధ ఉంచడం జరిగిందని తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనం ఇవ్వకూడదని, వాహనం ఇచ్చినచో వారు తెలిసి తెలియని డ్రైవింగ్ తో వాహనం నడపటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని గడిచిన 8 నెలలో మైనర్లు డ్రైవింగ్ చేయడం వలన 3 గురు అమాయకులు ప్రాణాలు కోల్పోవడం జరిగిందని అదేవిధంగా ముగ్గురు మైనర్లు సెల్ఫ్ యాక్సిడెంట్స్ అనగా చెట్లకు, డివైడర్లకు గుద్దుకుని చనిపోవడం జరిగిందని అదేవిధంగా మైనర్ లు డ్రైవ్ చేయడం వల్ల 16 మంది వ్యక్తులు తీవ్ర గాయాలు కావడం జరిగిందని దీన్ని దృష్టిలో ఉంచుకొని మైనర్ డ్రైవింగ్ కఠినంగా వ్యవహరిస్తున్నామని ఇందులో భాగంగానే 12 మంది తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకున్నామని, మైనర్ డ్రైవింగ్ కి సంబంధించి 5432 ఈ-చాలన్ కేసులు కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమే కావున ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని వాహనాలు ఇచ్చి వారిని ప్రోత్సహించవద్దని తల్లిదండ్రులకు ఎస్పీ సూచించారు. ఏదైనా జరగరాని సంఘటన జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడే బాధపడే వలసి వస్తుందని పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటు అన్నారు.మైనర్ డ్రైవింగ్, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు గురించి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో స్కూల్, కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనల, మైనర్ డ్రైవింగ్ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు..

## తిరుపతి నియోజక వర్గ పరిధిలో తొలగించబడిన ఓటర్ జాబితా ను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన కలెక్టర్



**తిరుపతి** భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తేదీ 06.01.2022 నుండి 31.03.2023 వరకు ఓటర్ల జాబితాలో జరిగిన తొలగింపులను క్షేత్ర స్థాయిలో వెరిఫై చేయాలని ఇచ్చిన సూచనల మేరకు నేడు తిరుపతి నియోజకవర్గం లోని పలు పోలింగ్ బూత్ ల పరిధిలో నేటి వరకు తొలగించబడిన ఓటర్ జాబితాను క్షేత్ర స్థాయిలో ర్యాండమ్ గా జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ కె వెంకట రమణారెడ్డి తిరుపతి ఈఆర్ఓ శ్రీమతి హరిత తో కలిసి తనిఖీ చేసారు. శుక్రవారం ఉదయం తిరుపతి నియోజక వర్గంలో మారుతీ నగర్ రాయల్ నగర్ లోని 251, 252, 253, బైరాగి పట్టెడ 148 తదితర పోలింగ్ బూత్ ల పరిధిలోని గృహాలను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా సందర్శించి ఓటర్ జాబితా నుండి తొలగించబడిన వారి వివరాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి తనిఖీ చేశారు. డబుల్ ఎంట్రీ అయిన, చనిపోయిన, మరొక ప్రాంతానికి తరలిపోయిన, వలస పోయిన తదితర కారణాల వలన తొలగించబడిన ఓటర్ల జాబితాను క్షేత్ర స్థాయిలో ర్యాండమ్ గా కలెక్టర్ పరిశీలించి మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఏఈఆర్ఓ లు సంబంధిత బిఎల్ఓలు అందరూ పని చేయాల్సి ఉంటుందని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అర్బన్ వెంకట రమణ, ఎలక్షన్ డి.టి జీవన్, సూపర్వైజర్లు బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# నీకు నేను రక్షా నాకు నీవు రక్షా అనేదే రాఖీ పండగ పరమార్ధం





కల్వకుర్తి (ప్రశ్న న్యూస్ ) అన్నాచెల్లెళ్లు లేదా అక్కా తమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకుగాని తమ్మునికి గాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటు అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ. సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు ఈ రోజునే పాత గాయత్రిని వదిలి కొత్త గాయత్రిని ధరిస్తారు. ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త యజ్ఞోపవీతాన్ని ధరించి పాత గాయత్రిని వదిలేస్తారు అలాగే రాఖీ పండగకు కులమతాల పట్టింపు లేదు. బీదాగొప్పా అన్న బేధం లేదు. వయసుతో సంబంధం లేదు. రాఖీ వచ్చిందంటే చాలు, దేశమంతా సోదరమయంగా మారిపోతుంది. నువ్వు చల్లగా ఉండాలి సోదరా అంటు ఆడవాళ్లు రాఖీ కడితే, నీ కోసం నేనున్నాను అన్న బరోసాను మగవారు అందిస్తారు. పాశ్చాత్యుల ప్రభావంతో రోజుకో సంబరం వచ్చిపడుతోంది. కానీ రాఖీ పండగ అలా కాదు. భాగవతం, భవిష్యపురాణం వంటి ప్రాచీన గ్రంథాలలోనే రాఖీ ప్రసక్తి కనిపిస్తుంది. శ్రీవిష్ణుమూర్తి దగ్గర నుండి శ్రీకృష్ణుని వరకు ఈ రాఖీని ఆచరించిన ఘట్టాలు వినిపిస్తాయి. రాఖీ పండగ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో సోదర సోదరీమణుల ప్రేమ వాత్సల్యాలు వెల్లివిరుస్తున్నాయి. అలాగే పట్టణంలోని కళ్యాణ్ నగర్ కాలనీలో తన సోదరులైన విష్ణుమూర్తి, బాలు, చాలువాచారి, వెంకటేష్, సురేష్ లకు అలివేలు, అనూష సంతోజు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

## వినాయక నిమజ్జనానికి టీటీడీ సంపూర్ణ సహకారం

- **టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి**
- **తిరుపతి నగరపాలక సంస్థ పూర్తి సహకారం**
- **మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత**

**తిరుపతి** తిరుపతి నగరంలో ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగే వినాయక నిమజ్జన కార్యక్రమానికి టీటీడీ సంపూర్ణ సహకారం అందిస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి చెప్పారు. తిరుపతిలో జరిగే వినాయక నిమజ్జనానికి కావల్సిన ఏర్పాట్లుపై తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో టీటీడి చైర్మెన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి సమక్షంలో వివిధ సంస్థలకు చెందిన ప్రభుత్వ అధికారులు, వినాయక నిమజ్జన కమిటీ సభ్యుల సమక్షంలో శుక్రవారం తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్ పాల్గొని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ సంధర్భంగా భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో గరుడ సేవ జరిగే సెప్టెంబరు 22వ తేదీ వినాయక నిమజ్జనాలు జరగకుండా వినాయక నిమజ్జన కమిటీ ప్రతినిధులు, అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వినాయక నిమజ్జనం ప్రశాంతంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగేందుకు గత ఏడాది లాగే ఈ సారి కూడా టీటీడీ వైపు నుండి అవసరమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. వినాయక సాగర్ వద్ద భక్తులందరికీ తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కుంకుమ, కంకణాలు అందిస్తామని చెప్పారు. తిరుమలలో స్వామి వారి గరుడ సేవ జరిగే రోజునే వినాయక విగ్రహాల ఐదవ రోజు నిమజ్జనం వస్తోందన్నారు. తిరుమలకు గత ఏడాది కంటే ఎక్కువ సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. అధికార యంత్రాంగం తిరుమలలో ఎక్కువ దృష్టి పెట్టాల్సి ఉన్నందున 5 వ రోజు వినాయక విగ్రహ నిమజ్జనాలు లేకుండా చర్యలు తీసుకోవాలని నిమజ్జన కమిటీ, అధికారులకు కరుణాకర రెడ్డి సూచించారు. వినాయక చవితి సందర్భంగా వినాయక సాగర్ వద్ద టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో అవసరమైన మేరకు ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం పోలీస్, తుడ, రెవెన్యూ, ఎస్పీడీసీఎల్ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి చెప్పారు. మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్ మాట్లాడుతూ గత సంవత్సరం లాగానే ఈసారి కూడా వినాయక నిమజ్జనం రోజు నగరపాలక సంస్థలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం మొదటగా నిమజ్జనానికి తీసుకు రావడం జరుగుతుందన్నారు. వినాయక నిమజ్జనానికి వినాయక సాగర్లో మంచి నీటిని నింపడంతో బాటు అన్ని వసతులు కల్పిస్తామని మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, ఆర్డీవో కనక నరసారెడ్డి, టీటీడీ ఎస్ఈ సత్యనారాయణ, అదనపు ఎస్పీ కులశేఖర్ తో పాటు వివిధ శాఖల అధికారులు, నిమజ్జన కమిటీ ప్రతినిధులు సామంచి శ్రీనివాస్, కార్పొ రేటర్ ఆర్సీ మునికృష్ణ, మాంగాటి గోపాలరెడ్డి, గుండాల గోపినాథ్, కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, డి.ఎస్.పిలు, సిఐలు తదితరులు పాల్గొన్నారు.

# బందాలు - ప్రేమానురాగాల సమాహారమే రాఖీపండగ







భడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) అక్క తమ్ముళ్ళు అన్నా చెల్లెల్ల అనుబందం, ప్రేమానురాగాలకు ప్రతీక అయన రాఖీపండగను పురస్కరించుకొని వాడవాడల సందడి నెలకొంది. ఈ సందర్భంగా అన్నా తమ్ముళ్ళకు రాఖీలు కట్టేందుకు వేళ్ళే నేపద్యంలో నగరంలోని రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్ లు ఏర్పడిన్నాయి. ఇక హైదరాబాదు నుండి పరిసర గ్రామాలకు, జిల్లాలకు వెళ్ళే రోడ్లు సైతం సందడిగా మారాయి. ఏదేమయనను సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించుకొని ఒకరినోకరు అభినందించుకోవడంతో సంతోషాలు వెళ్ళి విరిసాయి.రాఖీ పండగ వెనక ఎంతో చరిత్ర ఉందని మన పురాణాల వల్ల తెలుస్తుందని, రాఖీ కట్టడంతో నీవు నాకు రక్షా నేను నీకు రక్షా అనే నిగూడ పరమార్ధం దాగి ఉందని, అలకలు - అభిమానాలు, పోరాటాలు - తగాధాలు, వంటి అనేక జ్ఞాపకాలతో ముడిపడి చెక్కుచెదరని తోబుట్టువుల పండగనే ఈ రాఖీ పండగ.అన్నకు, తమ్ముళ్ళు ఉన్నత శిఖరాలకు చేరాలని అకాంక్షిస్తు, ప్రేమసూచకంగా సోదరి రాఖీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటు అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ. మన ఇతిహాసాల ప్రకారం ద్రౌపది, శ్రీకృష్ణుల అన్నా చెల్లెలి అనుబంధం అత్యంత గొప్పగా కనిపిస్తుంది. శిశుపాలుడిని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట. అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడని చరిత్ర వల్ల తెలుస్తుంది. అయితే రాఖీ పండుగ గురించి పురాణాల్లో అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి.

## రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి

**పరిగి** వికారాబాద్ జిల్లా పరిగి ఆర్టీసీ బస్ డిపో ముందు ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పరిగి టీచర్స్ కాలనీలో అద్దెకు ఉంటున్న మహేశ్వరి తన పెద్ద కొడుకు విక్కి పుట్టినరోజు సందర్భంగా బేకరీలో కేక్ కొనుక్కునేందుకు వచ్చి రోడ్డు దాటుతుండగా చిన్న కొడుకు శివ(5)ను లారీ ఢీకొట్టింది. శివ పై లారీ వెళ్లడంతో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు.పరిగి మండలం రంగంపల్లి గ్రామానికి చెందిన రవి ,మహేశ్వరీలకు ఇద్దరు కొడుకులు.

### ఆగస్టు మాసంలోనూ

# రూ.1.6 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఆగస్టు మాసానికి సంబంధించిన జీఎస్టీ వసూళ్ల వివరాలను కేంద్ర ప్రభుత్వం నేడు వెల్లడించింది. జీఎస్టీ వసూళ్లు మరోసారి ఒకటిన్నర లక్షల కోట్ల రూపాయల మార్కు దాటినట్టు తెలిపింది. ఆగస్టు నెలలో రూ.1.6 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్టు వివరించింది. గతేడాది ఆగస్టుతో పోల్చితే జీఎస్టీ ఆదాయం 11 శాతం పెరిగింది. 2022 ఆగస్టులో రూ.1.43 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైంది. ఆగస్టు మాసానికి సంబంధించిన జీఎస్టీ వసూళ్ల వివరాలను కేంద్ర ప్రభుత్వం నేడు వెల్లడించింది. జీఎస్టీ వసూళ్లు మరోసారి ఒకటిన్నర లక్షల కోట్ల రూపాయల మార్కు దాటినట్టు తెలిపింది. ఆగస్టు నెలలో రూ.1.6 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్టు వివరించింది. గతేడాది ఆగస్టుతో పోల్చితే జీఎస్టీ ఆదాయం 11 శాతం పెరిగింది. 2022 ఆగస్టులో రూ.1.43 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైంది. కాగా, దేశీయ లావాదేవీలకు సంబంధించి జీఎస్టీ 14 శాతం పెరిగిందని కేంద్రం రెవెన్యూ శాఖ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. జీఎస్టీ ఆదాయం రూ.1.6 లక్షల కోట్లు దాటడం వరుసగా ఇది మూడోసారి. గత ఏప్రిల్ లో జీఎస్టీ రూ.1.87 లక్షల కోట్లు వసూలు కాగా, జీఎస్టీ ప్రవేశపెట్టినప్పటి నుంచి ఇదే అత్యధికం.

## మహాత్ముని స్ఫూర్తితోనే తెలంగాణ సాధన

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మహాత్ముడు చూపిన బాటలోనే తెలంగాణ సాధించామని సీఎం కేసీఆర్ అన్నారు. హెచ్ఐసీసీలో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ హాజరై ప్రసంగించారు. రాజ్యాంగ పరిధిలో ఉద్యమించడం వల్లనే తెలంగాణ రాష్ట్ర స్వప్నం సాకారమైందని, అహింసా పోరాటంతోనే గమ్యాన్ని ముద్దాడ గలిగామని అన్నారు. వేల సంవత్సరాల క్రితమే ప్రపంచానికి భారత్ ఆదర్శంగా నిలిచింది. విభిన్న సంస్కృతుల ప్రజలను స్వాతంత్రోద్యమం ఏకతాటిపై నిలిపింది. నేటికీ యావత్ ప్రపంచాన్ని గాంధీ సిద్ధాంతం ప్రభావితం చేస్తోందన్నారు. గాంధీజీ చూపించిన అహింసా మార్గంలోనే స్వాతంత్ర్య ఉద్యమం విజయతీరం చేరిందన్నారు. ఒకప్పుడు తెలంగాణ ఉద్యమం అంటే హింసాత్మక ఆందోళన మాత్రమే అనే అభిప్రాయం ఉండేదని గుర్తు చేశారు.

# గాంధీ స్ఫూర్తితోనే తెలంగాణలో అహింసాయుత ఉద్యమం

టీఆర్ఎస్ ను స్థాపించినప్పుడు అహింసాయుత ఉద్యమం ద్వారా రాజ్యాంగ పరిధిలో ఉద్యమించి విజయం సాధిస్తామని నేను నిండు మనసుతో స్పష్టంగా ప్రకటించానని గుర్తు చేసుకున్నారు. మొదట కొందరు నాతో ఏకీభవించలేదని రాను రాను నేను ఎంచుకున్న మార్గమే సరైందని అంగీకరించి వెంట నడిచారని కేసీఆర్ తెలిపారు. ప్రాణాన్ని పణంగా పెట్టి అయినా సరే లక్ష్యాన్ని సాధించాలి తప్ప అహింసా మార్గాన్ని వీడకూడదని నేను నిర్ణయించుకున్నా. ఆ నేపథ్యంలో నుంచి వచ్చిందే ఆమరణ నిరాహార దీక్ష ఆలోచన. స్వాతంత్ర్య పోరాట కాలంలో బ్రిటీష్ పాలనే బాగుందన్న ప్రబుద్ధుల వంటి వారు తెలంగాణ ఉద్యమ కాలంలోనూ ఉండే వారు. వారు తెలంగాణ వద్దు సమైక్య పాలనే ముద్దు అని నిస్సిగ్గుగా ప్రకటిస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చాలా చేశారు. మన చిత్తశుద్ధి ముందు వారి ప్రయత్నాలు విఫలం కాక తప్పలేదు. విచిత్రం ఏంటంటే వాళ్లే ఇవాళ మనకు తెలంగాణ ఉద్యమం గురించి పాఠాలు చెప్పడానికి సిద్ధపడుతున్నారని స్పష్టం చేశారు.

**- తెలంగాణ ఏర్పాటు తర్వాత గ్రామ స్వరాజ్యం, గ్రామ స్వయం పోషకత్వం దిశగా ముందడుగు**

గ్రామ స్వరాజ్యం, గ్రామ స్వయం పోషకత్వం దిశగా మనం ఎంతో దూరం ప్రయాణించగలిగాం. గ్రామీణ వృత్తులకు ప్రోత్సాహం ఇవ్వగలిగాం. గ్రామాలు సుసంపన్నంగా మారుతున్నాయి. ప్రజలందరికీ తాగునీరు కూడా ఇంతకాలం ప్రభుత్వాలు ఇవ్వలేకపోయాయి. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచింది. సంక్షేమానికి అగ్ర తాంబూలం ఇవ్వడం లోనూ, రైతు కేంద్రంగా ప్రణాళికల రచన చేయడంలోనూ, గ్రామీణ ఆర్థిక వృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వెనుక గాంధీగారి ప్రభావమే ఉన్నదని తెలిపారు. భారత దేశం ఆత్మ గ్రామాల్లోనే ఉన్నదని గాంధీగారు పదే పదే చెప్పారు. ఆ మాటల ప్రేరణతోనే గ్రామీణ జీవన ప్రమాణాలను అభివృద్ధి చేసుకుంటున్నాం. తెలంగాణ మోడల్ ఈరోజు దేశానికి దిక్సూచిగా నిలిచింది. ఈ అభివృద్ధి నమూనా ఇదే విధంగా కొనసాగిస్తూ సకల జనులకు ప్రగతి ఫలాలను సమానంగా పంచడం ద్వారానే స్వాతంత్ర్యోద్యమ ఆశయాలను పరిపూర్తి చేసుకోగలుగుతాం. మనది న్యాయ పథం మనది ధర్మ పథం. సకల జనుల సంక్షేమమే మనకు సమ్మతం అని సీఎం కేసీఆర్ అన్నారు.

**-గాంధీ సినిమా 35 లక్షల మంది వీక్షణ**

సమాచారశాఖ ఆధ్వర్యంలో ప్రదర్శించిన గాంధీ సినిమాను 35లక్షల మంది విద్యార్థులు, ఇతరులు చూసి ప్రభావితమయ్యారని తెలిపారు. గాంధీ చిత్రాన్ని ఈ తరం వారికి పరిచయం చేయడం సంతోషంగా ఉందన్నారు. మహనీయుల త్యాగాలను స్మరించుకోవటం మనందరి బాధ్యత అన్న సీఎం కేసీఆర్ స్వాతంత్ర్య సమరయోధుల గొప్పతనం నేటి తరానికి సమగ్రంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. సకల జనులకు ప్రగతి ఫలాలను సమానంగా పంచడం ద్వారానే స్వాతంత్ర్యోద్యమ ఆశయాలను పరిపూర్తి చేసుకోగలుగుతామని తెలంగాణ ముఖ్యమంత్రి అభిలషించారు. ముందుగా హెచ్ఐసీసీ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని సీఎం ఆవిష్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలను సీఎం కేసీఆర్, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు వీక్షించారు.

# అమరావతి రైతులకు సుప్రీంకోర్టు శుభవార్త

ఖన్నా ఆధ్వర్యంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఆర్-5 జోన్ వ్యవహారానికి, రాజధాని అంశానికి సంబంధం ఉందా? అని ప్రశ్నించింది. దీనిపై ఏపీ ప్రభుత్వం తరఫున అభిషేక్ సంఘ్వీ వాదనలు వినిపించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణం కోసమే ప్రభుత్వం ఈ ప్రాజెక్టు చేపట్టిందని, పట్టాలు పంపిణీ చేసి ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవగా, దీనిపై హైకోర్టు స్టే ఇచ్చిందని తెలిపారు.

ప్రభుత్వం తరఫున వాదనలు విన్న ధర్మాసనం స్పందిస్తూ జస్టిస్ జోసెఫ్ ఉత్తర్వుల తర్వాత హైకోర్టు విచారణ జరిపించింది. విచారించాల్సిన అంశాలు చాలా ఉండటంతో తదుపరి విచారణ చేపడతామని సంజీవ్ ఖన్నా వెల్లడించారు. ప్రతివాదులకు నోటీసులు జారీచేసిన ధర్మాసనం మూడువారాల్లో సమాధానం చెప్పాలని ఆదేశాలు జారీచేసింది. ప్రతివాదులు కౌంటరు దాఖలు చేసిన తర్వాత మరో మూడు వారాల్లో రిజాయిండర్ పిటిషన్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. తర్వాత విచారణను నవంబర్ లో చేపడతామని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ నిర్ణయంపై అమరావతి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జమిలి ఎన్నికలకు జై కొట్టనున్న కేంద్రం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశంలో ఎన్నికల హడావుడి మొదలైంది. వరుసగా మూడోసారి అధికారంలోకి రావాలని బీజేపీ భావిస్తోంది. బీజేపీని ఈసారి ఎలాగైనా ఓడించాలని ప్రతిపక్ష పార్టీలు ఏకం అయ్యాయి. దేశంలోని 28 పార్టీలు ఏకమై 'ఇండియా కూటమి'గా ఏర్పడ్డాయి. తమ కార్యాచరణ ప్రకటించడం కోసం కూటమి మూడుసార్లు సమావేశమైంది.

మరోవైపు కేంద్ర ప్రభుత్వం 'జమిలి' ఎన్నికలతో ప్రతిపక్షాలకు చెక్ పెట్టేందుకు ప్రణాళిక రచిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఈ నెల 18 నుంచి 22 వరకు ప్రత్యేక పార్లమెంటు సమావేశాలను నిర్వహించాలని నిన్న నిర్ణయించింది. శుక్రవారం జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేసింది. 'ఒక దేశం – ఒకే ఎన్నిక' పేరుతో పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో బిల్లును ప్రవేశ పెట్టాలని కేంద్ర భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా కోవింద్ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసింది. దేశంలో ఒకేసారి లోక్ సభ, అయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు నిర్వహణపై సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీలో 16 మందితో సభ్యులు ఉంటారని తెలుస్తోంది. కమిటీలో ఇతర సభ్యుల పేర్లతో ఓ నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుంది.

## మోదీపై యుద్ధం ప్రకటించిన ఇండియా కూటమి

మా లక్ష్యం. జుడేగా భారత్, జీతేగా ఇండియా నినాదంతో ప్రజల్లోకి వెళ్లనున్నామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బీజేపీని ఇండియా కూటమి ఓడించడం ఖాయం అని తేల్చి చెప్పారు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ. ఈ బలమైన శక్తిని ఢీకొట్టడం మోదీ తరం కాదని స్పష్టం చేశారు. అదానీ వ్యవహారంపై విచారణ జరిపి తీరాలని డిమాండ్ చేశారు. "విపక్షాలన్నీ ఒక్కటైతే బీజేపీ ఎన్నికల్లో విజయం సాధించడం అసాధ్యం. బీజేపీని ఓడించడానికి పక్కా ప్లాన్‌తో ఉన్నాం. ఇప్పటికే కో ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేశాం. త్వరలోనే సీట్ షేరింగ్ విషయంలోనూ స్పష్టత వస్తుంది. విపక్ష కూటమి బీజేపీని ఓడిస్తుందన్న నమ్మకం ఉందని రాహుల్ గాంధీ అన్నారు.

# తెలంగాణలో భారీ పెట్టుబడి

గొరిల్లా గ్లాస్‌లను తయారు చేసే పరిశ్రమను తెలంగాణలో పెట్టనుందని అందుకోసం రూ. 934 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చినట్టు మంత్రి కేటీఆర్ ట్విట్టర్ ద్వారా ప్రకటించారు. మెటీరియల్ సైన్సెస్‌లో ప్రపంచ అగ్రగామిగా ఉన్న కార్నింగ్ సంస్థ దేశంలో మొట్టమొదటిసారిగా స్మార్ట్‌ఫోన్‌ల కోసం గొరిల్లా గ్లాస్‌ను తయారు చేయడానికి తెలంగాణలో తయారీ ప్లాంట్‌ను నెలకొల్పాలని నిర్ణయించుకున్నందుకు సంతోషంగా ఉందని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ సంస్థ ఏర్పాటుతో 800 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. కొత్త కొత్త కంపెనీలు తెలంగాణలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్న నేపథ్యంలో ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన కంపెనీలు వాటిని మరింతగా విస్తరించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అందులో భాగంగానే కోకాకోలా సంస్థ తమ పెట్టుబడులను రెట్టింపు చేస్తున్నట్టు ప్రకటించింది. ఆగస్టు 26న.. మంత్రి కేటీఆర్‌తో ఆ సంస్థ ఉపాధ్యక్షుడు జేమ్స్ మేక్ గ్రివి భేటీ అయ్యారు. తమ సంస్థకు ఇండియా మూడో అతిపెద్ద మార్కెట్ అని తెలిపిన జేమ్స్ తమ కార్యకలాపాలను విస్తరించే వ్యూహంతో ముందుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఈక్రమంలోనే తెలంగాణలో తమ పెట్టుబడులను రెట్టింపు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

# అన్ని వర్గాల కౌలు రైతులకు అండగా ఉంటున్నాం

సాగుదారులకు వైఎస్ఆర్ రైతు భరోసా పథకాన్ని వర్తింప చం. పంటహక్కు సాగు పత్రాలు పొందిన వారిలో అర్హులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కౌలుదారులు, దేవాదాయ భూములను సాగు చేస్తున్న రైతులకు సాయం పంపిణీ చేస్తున్నాం. 2023-24 సీజన్‌కు సంబంధించి తొలివిడత పెట్టుబడి సాయం ఇది" అని జగన్ తెలిపారు.

"కౌలు రైతులకుదేవాలయ శాఖ భూములు కౌలు చేసుకుంటున్న రైతులకు 2023-24 తొలి విడత పెట్టుబడి సాయం 7,500 అందిస్తున్నాం. అదే టైంలో ఖరీఫ్ సీజన్‌లో భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులందరికీ ఇన్పుట్ సబ్సిడీని కూడా అందిస్తున్నాం. సీజన్ ముగిసేలోపు రైతులకు నష్ట పరిహారం అందచేస్తున్నాం అని తెలిపారు. ఇలా గడువు కంటే ముందే నిధులు అందించే ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేదేమో అని జగన్ అభిప్రాయపడ్డారు. వ్యవసాయ భూమిలేని ఎస్సీ ఎస్టీ బీసీలకు కూడా అండగా నిలబడుతున్నామని అన్నారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా అటవీ భూములకు సైతం సాగు చేసుకునే గిరిజనులకు తోడుగా ఉంటున్నామని సీఎం జగన్ అభిప్రాయపడ్డారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 5, 38,337 మంది కౌలు రైతులకు 3,99,321 మంది అటవీ భూమి సాగు చేస్తున్న సాగుదారులకు 1,122.85 కోట్ల పెట్టుబడి సాయం అందించామన్నారు జగన్. మొత్తంగా వైఎస్సార్ రైతు భరోసా ద్వారా ఇప్పటివరకు 52.57 లక్షల రైతు కుటుంబాలకు 31,005.04 కోట్ల మేర పెట్టుబడి సాయాన్ని చేశామని తెలిపారు. కేవలం ఈ నాలుగు సంవత్సరాల్లోనే జరిగిన ఈ మార్పులను గమనించాలని జగన్ కోరారు. రైతులకు మంచి జరగాలని మనసారా కోరుకుంటూ మంచి చేస్తున్న ప్రభుత్వానికి చల్లని దీవెనలు, ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

# అన్ని వర్గాల కౌలు రైతులకు అండగా ఉంటున్నాం

వాహనాలు పార్కింగ్ చేసేందుకు స్థలం లేక పర్యాటకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే పార్కింగ్ సమస్యను లేకుండా చేసేందుకు ప్రభుత్వం కసరత్తులు ప్రారంభించింది. చార్మినార్‌కు నలువైపుల నుంచి పర్యాటకుల కోసం మల్టీలెవల్ పార్కింగ్ కాంప్లెక్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది. చార్మినార్ బస్ డిపో సమీపంలో సౌకర్యవంతమైన పార్కింగ్ ఏర్పాటు చేయనున్నారు. పార్కింగ్ కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా డీబీఎఫ్ఓటీ ఫ్రేమ్‌వర్క్‌పై పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ ద్వారా ఈ ప్రాజెక్ట్ ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

ఆసక్తిగల పార్టీల నుంచి బిడ్లను ఆహ్వానిస్తున్నట్లు కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రకటించింది. సెప్టెంబర్ 16న బిడ్డింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ మల్టీలెవల్ పార్కింగ్ కాంప్లెక్స్‌ను 3493 చదరపు మీటర్ల విస్తీర్ణంలో మూడు బేస్మెంట్ స్థాయిల్లో మూడు అంతస్తుల్లో నిర్మించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ కాంప్లెక్స్‌లో దాదాపు 150 ఫోర్ వీలర్ వెహికిల్స్, టూ వీలర్ పెయిడ్ పార్కింగ్ స్థలాలు ఉంటాయి. అదనంగా బెస్మెంట్, గ్రౌండ్ ఫ్లోర్లలో హ్యాకర్ల కోసం వాణిజ్య స్థలాలు కేటాయించనున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఓల్డ్ సిటీ సమగ్ర అభివృద్ధికి ప్రాథమిక ఏజెన్సీగా పనిచేస్తున్న కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులు ఈ ఎంఎల్పీ కాంప్లెక్స్‌ను పీపీపీ మోడల్‌లో నిర్మించాలని నిర్ణయించింది. దీంతో చార్మినార్ వద్ద పార్కింగ్ సమస్య తీరనుంది. అంతేగాక,ట్రాఫిక్ సమస్య కూడా కొంతమేర తీరే అవకాశం ఉంది.

# గడప గడపతో గెలుద్దాం, కాంగ్రెస్ రుణం తీర్చుకుందాం

కావాలని పొంగులేటి శ్రీనివాస రెడ్డి పార్టీ అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం కావాలని నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి వివరించాలన్నారు.

బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుకెళ్లాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రూ.4000ల పెన్షన్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, అర్హులైన పోడు రైతులకు పట్టాలు పంపిణీ వాటికి రుణాలు వచ్చేలా చేయడం, రూ.500 లకు గ్యాస్ సిలిండర్ ఇచ్చే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు చేరాలనేదే కాంగ్రెస్ లక్ష్యమని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామన్నారు

. కల్వకుంట్ల కుటుంబం మాటలకే పరిమితమని విమర్శించారు. సంక్షేమ పథకాల పేరుతో సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణాన్ని తీర్చుకుందామని అన్నారు. ఖమ్మం పట్టణంలోని జగదాంబ సెంటర్‌లో తెలంగాణ తల్లి, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేశారు.2014, 2018 మేనిఫెస్టోలో ఎన్ని అమలు చేశారో కేసీఆర్ చెప్పాలని సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న లక్ష రుణమాఫీ కేవలం 18 వేల నుంచి 20 వేలు మాత్రమే అన్నారు. అదే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 2 లక్షల రుణమాఫీ ఒకేసారి చేస్తామన్నారు. అడ్డగోలుగా హామీలు ఇచ్చి రెండు సార్లు ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 5 లక్షల గృహ నిర్మాణంకు సాయం చేస్తామన్నారు. 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన రోజు బస్సులు ఇవ్వకుండా అడ్డుకున్నారని విమర్శించారు. అమిత్ షా వస్తే 1000 బస్సులకు ఫర్మిషన్ ఇచ్చిందన్నారు. దీన్ని బట్టి బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒకటే అనడానికి ఇది నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బెల్టు షాపులు మూత పడడం ఖాయమన్నారు. ధరణి పేరుతో లక్షల కోట్ల భూములు ఆగం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం, వాటిని తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బుతో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికలకు వస్తుందన్నారు. ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్ సచ్చిపోతదని తెలిసిన తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

# ఆగస్టులో ఎప్పుడూ చూడనంత వేడి

విభాగం తెలిపింది. ఈ వాతావరణ పరిస్థితికి ప్రదాన కారణం దేశంలోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షపాత లోటు, బలహీనమైన రుతుపవనాలు నమోదు కావడమేనని వివరించింది. ఉత్తరాది రాష్ట్రాల్లోని చాలా ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురిసినప్పటికీ.. మొత్తంగా చూసుకుంటే వర్షాపాతం లోటులోనే ఉన్నట్లు తెలిపింది. ఐఎండీ ప్రకారం, ఈ సంవత్సరం ఆగస్టులో భారత్ లో సగటున 161.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆగస్టు నెలలో భారత్ లో నమోదైన అత్యల్ప సగటు వర్షపాతం ఇదే. అంతకు ముందు 2005 ఆగస్టులో నమోదైన సగటు వర్షపాతం కంటే 2023 ఆగస్టులో నమోదైన సగటు వర్షపాతం 30.1 మిల్లీమీటర్లు తక్కువ.వర్షాకాలం వచ్చిన మొదట్లో కాస్త ఆలస్యంగా వానలు కురిసినప్పడికీ ఆ తర్వాత భారీ వర్షాలు కురిశాయి. మళ్లీ వరుణుడు కనిపించకుండా పోయాడు. ఎండాకాలంలో మండినంత స్థాయిలో సూర్యుడు మండిపోతున్నాడు. వానాకాలం సీజన్ మూడు నెలలు గురువారం రోజుతో ముగిసిపోయాయి. దీంతో అన్నదాతలు ఆగమైపోతున్నరు. పంట సాగులో తెగ ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. జూన్ నెల వర్షాభావంతో మొదలు కాగా జులైలో అధిక వర్షాలు, వరదలు సాగుకు తాత్కాలికంగా ఆటంకంగా మారాయి. అయితే వర్షాలు పడినప్పుడు నిండిన వాగులు, వంకలు, చెరువుల వల్ల కొద్దో గొప్పో పంటలసాగు మొదలు అయింది. ప్రస్తుతం వరినాట్లు కూడా పూర్తి అవుతున్నాయి. మొక్కజొన్న, పత్తి వంటి ఇతర పంటలు మొలకల దశలో ఉన్నాయి. వీటికి వర్షాల అవసరం ఎక్కువగా ఉంది. కానీ ఆగస్టు నెలలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది.ఈ ఏడాది వర్షా కాలంలో మొత్తం అంటే 92 రోజుల్లో 43 రోజుల పాటు వర్షాలు కురిశాయి. 579.9 మిల్లీ మీటర్ల వర్షానికి గాను 642.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది. ఇలా 12 శాతం అధిక వర్షపాతం నమోదైంది. సంఖ్యల పరంగా చూస్తుంటే వర్షం ఎక్కువగా నమోదు అయినట్లు కనిపిస్తున్నా ఒక నెలలో అతివృష్టి తప్పు అవసరమైన సమయాల్లో అసలు వర్షమే కురవలేదు. ఇప్పటి వరకు 13 జిల్లాల్లో మాత్రమే అధిక వర్షపాతం నమోదు అయింది. ఈ సంవత్సరం నీటి సమస్యలు తప్పేలా లేవు. గతేడాది ఈ సమయానికి నిండుకుండలా ఉన్న రాష్ట్రంలోని జలాశయాలు ఇప్పుడు నీరు లేక వెలవెలబోతున్నాయి. కృష్ణా నదీ పరివాహక ప్రాజెక్టుల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఈ వర్షాకాలంలో సగటు వర్షాపాతం కూడా నమోదు కాకపోవడం, ఎగువ నుంచి కూడా ఆశించిన స్థాయిలో ప్రవాహం రాకపోవడంతో ప్రాజెక్టుల్లోకి నీరు చేరలేదు. వర్షాభావ పరిస్థితులు ఇలాగే కొనసాగితే సాగు నీటికి, తాగు నీటికి ఇబ్బందులు పడాల్సిందేనని అధికారులు చెబుతున్నారు. సెప్టెంబర్ లో కూడా వర్షాలు లేకపోతే ఇక సంవత్సరమంతా నీటికి ఇబ్బందిపడాల్సిందేనని ఆందోళన వ్యక్తం అవుతోంది.

# చంద్రబాబుకు ఐటీ నోటీసులు.?

చంద్రబాబు అభ్యంతరాలను ఐటీ శాఖ తిరస్కరించినట్లు ఆ కథనంలో పేర్కొన్నారు.సంస్థల నుంచి ముడుపులు ప్రముఖ ఇన్ఫ్రా కంపెనీల సబ్ కాంట్రాక్టుల సంస్థల నుంచి ముడుపులు తీసుకున్నారనేది చంద్రబాబు పైన అభియోగాలు ఉన్నాయి. అమరావతి అమరావతి కాంట్రాక్టర్ లు అయిన షాపూర్జి పల్లోంజి (ఎస్ పి సి ఎల్), ఎల్ అండ్ టి సంస్థల నుంచి సబ్ కాంట్రాక్టుల ద్వారా చంద్రబాబుకు 118 కోట్ల ముడుపులు అందాయనేది ఆరోపణగా జాతీయ పత్రిక తన కథనంలో పేర్కొంది.

షాపూర్ జీ పల్లోంజీ కంపెనీ ప్రతినిధి మనోజ్ వాసుదేవ్ పార్థసాని నివాసాల్లో తనిఖల సమయంలో ఈ విషయం బయటకు వచ్చినట్లు చెబుతున్నారు. బోగస్ కాంట్రాక్టులు, వర్క్ ఆర్డర్ల ద్వారా నగదు స్వాహ్ చేసినట్లు మనోజ్ వాసుదేవ్ ఒప్పుకున్నారని వివరించారు. **ఐటీ నోటీసులు జారీ** దీంతో, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సంస్థల నుంచి వచ్చిన రూ 118 కోట్ల మొత్తాన్ని బహిర్గతం కాని ఆదాయంగా ఎందుకు పరిగణించకూడదని ఐటీ నోటీసులు జారీ చేసింది. చంద్రబాబు అభ్యంతరాలను తిరస్కరించిన తర్వాత ఆగష్టు 4వ తేదీనే హైదరాబాద్ ఐటీ సెంట్రల్ సర్కిల్ కార్యాలయం సెక్షన్ 153%జ% కింద ఈ నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. సంస్థల నుంచి వచ్చిన ?118 కోట్ల మొత్తాన్ని బహిర్గతం కాని ఆదాయంగా పరిగణించడం, చట్టం ప్రకారం ప్రాసెస్ చేయబడుతుందనే అంశాలను నోటీసుల్లో ఐటీ శాఖ ప్రస్తావించిందని సమాచారం. 2019లో ఐటీ శాఖ అధికారులు చంద్రబాబు పీఏగా శ్రీనివాస్ నివాసంలో సోదాలు చేసారు. ఆ సమయంలో కీలక సమాచారం సేకరించారు. **సోదాలతో సమాచారం**షాపూర్ జీ పల్లోంజీ కంపెనీ ప్రతినిధి మనోజ్ వాసుదేవ్ నివాసంలో సోదాల సమయంలో మరింత సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాల్లో లభించిన ఆధారాల మేరకు సంబంధిత వ్యక్తులను విచారించారు. తాము సేకరించిన సమాచారం పై వారి వాంగ్మూలాలను నమోదు చేసారు. వీటి ఆధారంగా ఐటీ అధికారులు ఇప్పుడు చంద్రబాబుకు నోటీసులు పంపినట్లు ఆ కథనంలో పేర్కొన్నారు.

## అమరవీరుల జ్ఞాపకార్థం మట్టిని సేకరిస్తాం

**- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి**

**తాడేపల్లిగూడెం** మనభూమి మన దేశం కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపను సందర్శించి మట్టిని సేకరిస్తామని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి తెలిపారు తాడేపల్లిగూడెంలోని మర్చంట్ అసోసియేషన్ భవనంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు . తొలుత బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నరిసే సోమేశ్వరరావు స్వాగతం ఉపన్యాసం చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ మాట్లాడుతూ నా భూమి నా దేశం లో భాగంగా ప్రతి గ్రామంలోని మట్టిని సేకరించి ఆ మట్టిని ఢిల్లీకి పంపుతామని తెలిపారు దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల జ్ఞాపకార్థం అమృతవనం ప్రధాని మోడీ ఆధ్వర్యంలో ఢిల్లీలో ఏర్పాటు చేస్తున్నారన్నారు ఈనెల 15 తారీకు వరకు ఈ మట్టిని సేకరిస్తామని చెప్పారు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రతి గ్రామంలో 75 మొక్కలు నాటుతామన్నారు ఈ మట్టి సేకరణ కార్యక్రమం తాడేపల్లిగూడెం నియోజకవర్గం లోని పెంటపాడు మండలం ముదునూరులో ప్రారంభిస్తామన్నారు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈతకోట తాతాజీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర పార్టీల ఆదేశాల మేరకు ఈ మట్టిని సేకరిస్తున్నామన్నారు

గ్రామాల్లో సేకరించిన మట్టిని మండలాలకు మండలం నుండి జిల్లాకు జిల్లా నుండి రాష్ట్రానికి ఈ మట్టిని పంపి ప్రత్యేక రైలు ఢిల్లీకి తరలిస్తామని చెప్పారు అమృతం మహోత్సవంలో భాగంగా అక్టోబర్ రెండో తేదీ వరకు అనేక కార్యక్రమాలు చేస్తామని తెలిపారు దీనిలో భాగంగా అమరవీరుల జ్ఞాపకార్థం తాడేపల్లిగూడెం మండలం మాధవరం లో భారీ ఎత్తున కార్యక్రమాలు చేయాలని నిర్ణయించమన్నారు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కుటుంబాన్ని సందర్శించి చిటికెడు మట్టి చిటికెడు బియ్యం సేకరిస్తామని చెప్పారు ప్రతి కార్యకర్త మొక్కనాటి దాని సంరక్షించే బాధ్యత కూడా వారికి అప్పగిస్తామని తెలిపారు కేంద్ర ప్రభుత్వం గ్యాస్ రేటు తగ్గించినా ప్రతిపక్షాలు దానిని విమర్శిస్తున్నాయని తెలిపారు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నరిసే సోమేశ్వరరావు మాట్లాడుతూ బీజేపీ చేస్తున్న అమృత మహోత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొని వాటిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు కోట రాంబాబు, చిట్యాల రాంబాబు, ఉన్నమట్ల కపర్ధి, కంచుమర్తి నాగేశ్వరరావు, సురేష్ రెడ్డి, అయినం బాలకృష్ణ, వెంకటలక్ష్మి, రామ గాని సత్యనారాయణ, పాటే నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కంటి సేవలో పలువురు ఇస్రో శాస్త్రవేత్తలు

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నకు శనివారం ప్రారంభం కానున్న ఆదిత్యఒ1/ఖూఒఎ-అ57 ప్రయోగం విజయవంతం కావాలని ఇస్రో డైరెక్టర్ డాక్టర్ మోహన్, డాక్టర్ యశోద ఎమ్మెస్ గుప్తా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి శుక్రవారం ఇస్రో శాస్త్రవేత్తలు విచ్చేశారు. శ్రీ జ్ఞాన ప్రసన్నంబ సమేత శ్రీకాళహస్తి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారిని శ్రీ మేధా గురుదక్షిణామూర్తి సన్నిధానం వద్ద వేద పండితులు ఆశీర్వచనం ,తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో టెంపుల్స్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ మరియు ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బేతంచర్ల బస్టాండ్ ను ప్రారంభించిన ఆర్థిక శాఖ మంత్రి

**బేతంచర్ల** బేతంచర్ల పట్టణంలో ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త బస్టాండ్ ఏరియాలో ఆర్టీసీ బస్సులు ఆగడానికి ఉన్న పాత భవనాన్ని ను 1.26 కోట్ల రూపాయలతో ఆధునిక పనులను కాంపౌండ్ వాటిని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, ఆర్టిసి ఎం.డి తిరుమల రావు సంయుక్తంగా శుక్రవారం నాడు బస్టాండ్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ బస్టాండ్ కు మా చిన్నాన్న స్థలాన్ని విరాళంగా ఇచ్చారని, నాడు బస్టాండులో కంపచెట్లతో నిండి ఉన్న దానిని నేడు అత్యధిక హంగులతో పూర్తి స్థాయిలో ప్రయాణికులకు అందించామన్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ డోన్ లో చేసిన కొన్ని పనులను సెల్ఫీలు తీస్తూ తాము అభివృద్ధి చేసిన పనులను సెల్ఫీ రాజా వక్రీకరిస్తున్నారని ప్రతిపక్ష నాయకులను ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె ఆర్టీసీ ఆర్.ఎం మల్లికార్జున, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి, వైయస్సార్సీపి నాయకులు బాబు రెడ్డి, దస్తగిరి, ముస్లిం మైనార్టీ నాయకులు మూర్తి జావలి ఖాజా, పిట్టల జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# మరో మహిళా ప్రాధాన్య పాత్రలో అనుష్క



మహిళా ప్రాధాన్యం ఉన్న చిత్రాలకు కేరాఫ్‌గా నిలిచారు అనుష్కశెట్టి. 'అరుంధతి', రుద్రమదేవి, 'బాహుబలి'లో దేవసేన లాంటి పాత్రలతో మెప్పించిన ఆమె ఆ తరహాలోనే మరో పాత్ర చేయనున్నారు. ఇప్పటి వరకూ తెలుగు, తమిళ, కన్నడ చిత్రాలకే పరిమితమైన అనుష్క ఇప్పుడు ఓ అడుగు ముందుకేసి మలయళ ఇండస్ట్రీలో కూడా అడుగు పెడుతున్నారు. 'కథనార్– ది వైల్డ్ సోర్సెరర్' టైటిల్‌తో రానున్న చిత్రంలో కీలక పాత్ర చేయడానికి అనుష్క గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. జయసూర్య హీరోగా నటించబోతున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కనుంది. కేరళలో జరిగిన కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రమిది. ఇందులో అనుష్క పాత్ర 'అరుంధతి' తరహాలో ఉంటుందని సమాచారం. రోజిన్ థామస్ దర్శకత్వం వహిస్తున్నారు. 14 భాషల్లో ఏకకాలంలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్న ఈ చిత్రం రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. మొదటి భాగాన్ని 2024లో విడుదల చేయనున్నట్లు మేకర్స్ పేర్కొన్నారు. శుక్రవారం హీరో జయసూర్య పుట్టినరోజుసందర్భంగా గ్లింప్స్ విడుదల చేశారు. ప్రస్తుతం ఈ గ్లింప్స్ సందడి చేస్తోంది. అనుష్క తొలిసారి మలయాళ చిత్రంలో అదీ మహిళా ప్రాధానం ఉన్న కథ కావడం హాట్ టాపిక్‌గా మారింది.తాజాగా అనుష్క తెలుగులో నటించిన 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ నెల 7న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. మహేశ్‌బాబు.పి దర్శకత్వంలో వహించిన ఈ చిత్రంలో నవీన్ పోలిశెట్టి కథానాయకుడు. ఆయన స్టాండప్ కమెడీయన్‌గా నటించగా, అనుష్క, చెఫ్‌గా నటించారు. ప్రస్తుతం ఈ చిత్రం ప్రమోషన్స్

# మేకోవర్ మార్చుకుంటున్న వరుణ్ తేజ్



రీసెంట్‌గా గాంఢీవదారి అర్జున సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు టాలీవుడ్ హీరో వరుణ్ తేజ్ . ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సక్సెస్ అందుకోలేకపోయింది. ప్రస్తుతం వార్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఆపరేషన్ వాలెంటైన్ చిత్రంలో నటిస్తున్నాడు. ఈ చిత్రానికి శక్తి ప్రతాప్ సింగ్ హడ దర్శకత్వం వహిస్తుండగా.. ఈ ప్రాజెక్టుతో బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. డిసెంబర్ 8న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. కాగా కరుణకుమార్ దర్శకత్వంలో నటిస్తోన్న తొలి పాన్ ఇండియా సినిమా కోసం మేకోవర్ మార్చుకునే పనిలో పడ్డాడు వరుణ్ తేజ్. మట్కా టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రంలో తన పాత్రకు తగ్గట్టుగా బాడీ లాంగ్వేజ్‌ను మార్చుకునే పనిలో బిజీగా ఉన్నాడు. వరుణ్ తేజ్ జిమ్‌లో చెమటోడుస్తూ.. సెల్ఫీ తీసుకుంటున్న స్టిల్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. పీరియాడిక్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో రాబోతున్న ఈ సినిమా వరుణ్ తేజ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బ్జడెట్‌తో వస్తోన్న ప్రాజెక్ట్ విశేషం. కథానుగుణంగా ఇందులో వరుణ్ తేజ్ నాలుగు డిఫరెంట్ గెటప్స్‌లో కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, నోరాఫతేహి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. త్వరలో సెట్స్‌పైకి వెళ్లనుంది. ఇక పాన్ ఇండియా కథాంశంతో తెరకెక్కుతున్న ఆపరేషన్ వాలెంటైన్‌లో వరుణ్ తేజ్గ ÷ట్రైర్ పైలట్‌గా నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మాజీ మిస్ యూనివర్స్ మానుషి ఛిల్లార్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది.

# లూసిఫర్ సీక్వెల్‌కు సన్నాహాలు




మలయాళీ సూపర్ స్టార్ మోహన్ లాల్ , మంజు వారియర్, వివేక్ ఒబెరాయ్ , టోవినో థామస్ ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం లుసిఫర్ సినిమాకు మలయాళీ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహించాడు. పొలిటికల్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం 2019 కేరళలో బిగ్గెస్టు బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఇక ఇదే సినిమాను మెగాస్టార్ చిరంజీవి గాడ్ ఫాదర్ పేరుతో తెలుగులో రీమేక్ చేశాడు. ఈ చిత్రానికి తని ఓరువన్ ఫేమ్ మోహన్ రాజా దర్శకత్వం వహించాడు. ఇక్కడ కూడా ఈ సినిమా మంచి విజయాన్ని నమోదు చేసుకుంది. కాగా ఈ చిత్రం నుంచి సీక్వెల్ వస్తున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. లుసిఫర్ 2 ఎంపురాన్ అనే టైటిల్‌తో ఈ సినిమా రానుండగా.. ఈ మూవీ నుంచి ఓ సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. తాజాగా ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన కొత్త అప్‌డేట్ బయటకు వచ్చింది. తాజా సమాచారం ప్రకారం లుసిఫర్ 2 ఎంపురాన్ ప్రోమోకు సంబంధించి షూటింగ్ వచ్చే వారం ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. అలాగే ఫస్ట్ షెడ్యూల్‌కు సంబంధించి దేశ రాజధాని ఢిల్లీలో అక్టోబర్ మొదటి వారం నుంచి షూటింగ్ మొదలు పెట్టబోతున్నట్లు తర్వాత అక్కడ నుంచి లడఖ్‌లో షూటింగ్ జరుపుకోనున్నట్లు సమాచారం. ఇక సీక్వెల్‌కు కూడా పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం చేయనుండగా మురళి గోపి స్టోరీ అందిస్తున్నాడు. కాగా ఇందులో సూపర్ స్టార్ మోహన్ లాల్ మరింత స్టైలిష్‌గా కనిపించనున్నట్లు టాక్.

# ఫన్నీ కామెడీ పండిస్తున్న అనుదీప్



పిట్టగోడ అనే ఫ్లాప్ మూవీతో దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయమైన అనుదీప్ .. ఆ తర్వాత 'జాతిరత్నాలు' సినిమాతో ఓవర్ నైట్ క్రేజీ డైరెక్టర్ గా మారిపోయారు. ఒక్క సారిగా టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యారు. ఇదే జోష్ లో కోలీవుడ్ హీరో శివ కార్తికేయన్ తో 'ప్రిన్స్' అనే ద్విభాషా చిత్రం చేయగా అది బోల్తా కొట్టింది. అయితే దర్శకుడిగా ఆయన తనలోని మరో కొత్త కోణాన్ని బయటపెట్టేందుకు రెడీ అయిపోయారు. నటుడిగా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. తన ఫన్నీ కామెడీ మాటలతో, ఇనోసెంట్ ఎక్స్ ప్రెషన్ తో పాపులర్ అయ్యారు అనుదీప్. ముఖ్యంగా ఇంటర్వ్యూల సమయంలో యాంకర్ల ముఖాల్లో ఓ క్వశ్చన్ మార్క్ రెయిజ్ చేయడం, షార్ట్ ఆన్సర్స్ చెప్పడం.. ఇలా రకారకాలుగా సోషల్ మీడియాలో బాగా హైలైట్ అయ్యారు. మంచి క్రేజ్ సంపాదించుకున్నారు. అయితే ఇప్పుడాయన నటుడిగా మారారు. ఎన్టీఆర్ బావమరిది నటిస్తున్న నార్నె నితిన్ కొత్త సినిమా మ్యాడ్ లో ఓ పాత్ర పోషించారు. కాలేజ్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్ర టీజర్ తాజాగా రిలీజై ఆకట్టుకుంది. ఇందులో అనుదీప్ కాలేజు కుర్రాళ్లతో పాటు కనిపించి ఆకట్టుకున్నారు. అనుదీప్ కామెడీ టైమింగ్ ఓ రేంజ్ లో ఉన్నట్టు అర్థమవుతోంది. అనుదీప్ తన మార్క్ కామెడీతో బాగానే నటించారని అనిపిస్తోంది. అసలే అనుదీప్ ఎక్కడ ఉంటే అక్కడ నవ్వులే నవ్వులు అన్న ప్రచారం కూడా ఉంది. ఈ చిత్రంలో అనుదీప్ కామెడీ బాగా పండితే.. తాను డైరెక్ట్ చేసే సినిమాలతో పాటు ఇతర చిత్రాల్లోనూ కనిపించే అవకాశం ఉంటుంది. ఇకపోతే ప్రస్తుతం ఆయన ఏ చిత్రాన్ని డైరెక్ట్ చేయలేదు. ఇక మ్యాడ్ సినిమా విషయానికొస్తే.. కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. చిత్రంలో నార్నె నితిన్, రామ్ నితిన్, సంతోష్ శోభన్ తమ్ముడు సంగీత్ శోభన్, గౌరీ ప్రియా రెడ్డి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

# మరో డిఫరెంట్ లవ్ స్టోరీ ఖుషీ



## – నటనతో మెప్పించిన విజయ్, సమంత

'ఖుషి'తో మంచి హిట్‌ను తన ఖాతాలో వేసుకోవాలనే తపనతో అగ్ర హీరో విజయ్ దేవరకొండ పట్టుదలగా ఉన్నాడు. మ్యూజికల్ లవ్‌స్టోరీలో విజయ్ దేవరకొండతో సమంత జోడీ కట్టడంతో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగిపోయాయి. ఈ సినిమా పాటలు అన్ని భాషల్లో పాపులర్ కావడం, ట్రైలర్ కూడా ఆకట్టుకోవడంతో సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ అయింది. బీఎస్ఎన్ఎల్ సంస్థలో ఉద్యోగం సంపాదించిన విప్లవ్ (విజయ్ దేవరకొండ) తన పోస్టింగ్‌ను కశ్మీర్‌లో ఇవ్వాలని కోరతాడు. కశ్మీర్ అంటే మణిరత్నం సినిమాల్లో చూపించే అందమైన మంచుపర్వతాలు, వాటికి తోడుగా ఏ.ఆర్.రెహమాన్ మ్యూజిక్, అందమైన రొమాన్స్ అలా ఓ ఫాంటసీ ప్రపంచాన్ని ఊహించుకుంటాడు. అయితే అక్కడకు వెళ్లగానే ఓ బాంబ్‌బ్లాస్ట్ ఇన్సిడెంట్, భద్రతా దళాలు, తీవ్రవాదుల మధ్య కాల్పుల సంఘటనను ఫేస్ చేయడంతో భయానికి గురవుతాడు. కశ్మీర్‌లో జీవితం ఊహించినట్లుగా అంత అందంగా ఉండదని అర్థమవుతుంది. ఈ సందిగ్ధ పరిస్థితుల్లో అక్కడ ఆరాబేగం (సమంత) పరిచయమవుతుంది. తొలిచూపు లోనే ఆమె ప్రేమలో పడతాడు విప్లవ్. తప్పిపోయిన తన సోదరుడి కోసం తాను పాకిస్థాన్ నుంచి వచ్చానని విప్లవ్‌కు అబద్ధం చెబుతుంది ఆరాబేగం. ఈ క్రమంలో వారు ప్రేమలో పడతారు. కొద్ది రోజుల తర్వాత ఆరాబేగం అసలు పేరు ఆరాధ్య అని, ఆమె కాకినాడకు చెందిన అమ్మాయి అని విప్లవ్‌కు తెలుస్తుంది. తాను ప్రముఖ ప్రవచనకర్త చదరంగం శ్రీనివాస రావు (మురళీశర్మ) కుమార్తెనని విప్లవ్‌తో చెబుతుంది ఆరాధ్య. మరోవైపు విప్లవ్ తండ్రి లెనిన్ సత్యం హైదరాబాద్‌లో నాస్తికవాద సంఘం అధ్యక్షుడిగా పనిచేస్తుంటాడు. గతంలోనే చదరంగం శ్రీనివాసరావుకు, లెనిన్ సత్యం మధ్య సిద్ధాంత పరమైన విభేదాలుంటాయి. ఈ నేపథ్యంలో తన కుటుంబ అభీష్టానికి వ్యతిరేకంగా ఆరాధ్య.. విప్లవ్‌ను పెళ్లాడుతుంది. ఇద్దరి జాతకం కుదరనందున వివాహంలో సమస్యలు వస్తాయని ఆరాధ్య తండ్రి చదరంగం శ్రీనివాస రావు హెచ్చరిస్తుంటాడు. ఈ నేపథ్యంలో ఈ జంట వైవాహిక జీవితంలో ఎలాంటి మలుపులు తిరిగిందన్నది సినిమా కథ. సనాతన ధర్మాన్ని ఆచరించే అమ్మాయి కుటుంబం, నాస్తిక వాదాన్ని నమ్మే అబ్బాయి తండ్రి..వీరిద్దరి మధ్య జరిగే ఓ సంఘర్షణ నేపథ్యంలో దర్శకుడు శివ నిర్వాణ ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. జంట మధ్య వివాహానంతరం ఏర్పడే విభేదాలు, మనస్పర్థల నేపథ్యంలో గతంలో ఎన్నో ప్రేమకథా చిత్రాలొచ్చాయి. అయితే ఈ సినిమాలో సనాతన ధర్మం, నాస్తికత్వం అనే విరుద్ధ సిద్ధాంతాల నడుమ ఓ జంట ప్రయాణాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేశాడు. సున్నితమైన అంశాన్ని తీసుకొని అంతిమంగా బంధాలు, ప్రేమలు గొప్పవనే సందేశాన్ని అందించారు. కశ్మీర్ నేపథ్యంలో ఈ సినిమా ప్రథమార్థం ఆద్యంతం ఆహ్లాదభరితంగా, చక్కటి వినోదంతో సాగింది. చిన్న అబద్ధంతో మొదలైన విప్లవ్, ఆరాధ్య ప్రేమాయణాన్ని తెరపై అందంగా ఆవిష్కరించారు.

ఆరాబేగం అలియాస్ ఆరాధ్య ప్రేమను గెలుచుకోవడానికి విప్లవ్ చేసే ప్రయత్నాలు, ఈ క్రమంలో వచ్చే సన్నివేశాలు హృద్యంగా ఉంటూ మంచి వినోదాన్ని పంచుతాయి. విజయ్ దేవరకొండ, వెన్నెల కిషోర్ మధ్య కామెడీ బాగా వర్కవుట్ అయింది.ఇక సెకండాఫ్‌లో ఫ్యామిలీ ఎమోషన్స్‌పై కథ నడుస్తుంది. ఆరాధ్యకు సంతానం కలగాలంటే హోమం జరపాల్సిందేనని చదరంగం శ్రీనివాసరావు పట్టుబడటం, దానికి లెనిన్ సత్యం వ్యతిరేకించడంతో రెండు కుటుంబాల మధ్య సంఘర్షణతో ద్వితీయార్థం భావోద్వేగాలతో నడుస్తుంది. అయితే హోమం నేపథ్యంలో సాగే డ్రామాను సాగతీశారనే భావన కలుగుతుంది. శాస్త్రాలు, సైన్స్ కంటే ప్రేమ, పెళ్లి బంధమే గొప్పదని ఇరు కుటుంబాలు రియలైజ్ కావడంతో కథ సుఖాంతమవుతుంది. కథాపరంగా పాయింట్ పాతదే అయినా దానిని తెరపైకి కన్విన్సింగ్‌గా తీసుకురావడంలో దర్శకుడు శివ నిర్వాణ సఫలీకృతుడయ్యాడు. విప్లవ్ పాత్రలో విజయ్ దేవరకొండ చక్కటి నటనను కనబరిచాడు. ప్రేమికుడిగా, భర్తగా రెండు భిన్న పార్శ్వాలున్న పాత్రల్లో మెప్పించాడు. కథానాయిక సమంతకు ఈ తరహా పాత్రలు కొత్తేమీ కాదు. ఆరాధ్య పాత్రలో బరువైన భావోద్వేగాలను పలికిస్తూ ఆకట్టుకుంది. మురళీశర్మ, సచిన్ ఖేడ్‌కర్ కథలో కీలకంగా నిలిచారు. వారిద్దరి నటన బాగుంది. ఇక వెన్నెల కిషోర్, రాహుల్ రామకృష్ణ తమదైన కామెడీ టైమింగ్, డైలాగ్స్‌తో మెప్పించారు. అక్కడక్కడా కొన్ని సన్నివేశాలు సాగతీతగా అనిపించినా ఓవరాల్‌గా ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా 'ఖుషి' ప్రేక్షకులను మెప్పిస్తుంది. బాక్సాఫీస్ వద్ద కూడా ఈ సినిమా మంచి ఫలితాలను సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి

# బరాబర్ అక్రమ నిర్మాణాలు చర్యలేవి.?

- మంత్రుల, ఎమ్మెల్యేల పీఏల కను సైగల్లో అక్రమ నిర్మాణాలు
- అధికారుల చేతివాటానికి అవినీతికి దర్పణంగా అక్రమ నిర్మాణాలు
- 2 నోటీసులు ఇచ్చిన కూల్చివేతలు చేయని టౌన్ ప్లానింగ్ అధికారులు
- ఉద్యోగంలో నీతి నిజాయితీ కనిపించదు, లంచాలు తీసుకున్న దగ్గర కనిపిస్తుంది
- ఉన్నత అధికారుల నిర్లక్ష్యమే అవినీతి పెంచి పోషిస్తుందా.?





**సీతాఫలమండి( ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలే పరమ అవధిగా ఇటు కార్పొరేటర్లు, అటు అధికారులు డ్యూటీ చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానికులు ఫిర్యాదు చేసిన పత్రికలో కథనాలు వచ్చిన స్పందించే తీరికలేదు అధికారులకు ఎందుకంటే ముందుగానే అక్రమ నిర్మాణదారుల వద్ద లక్షలలో వసూలు చేశారు కాబట్టి. ఇక సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో మంత్రుల, ఎమ్మెల్యేల పిఏ లు కూడా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ కావలసింది తీసుకొని అధికారులను బెదిరించడం పరిపాటిగా మారింది. ప్రజా ప్రతినిధుల పిఏలు కూడా అక్రమ నిర్మాణదారులతో కావలసింది తీసుకొని అన్నీ నేను చూసుకుంటాను మీరు చింతంచకండి అని చెప్పి అక్రమ నిర్మాణం వద్దకు అధికారులు సిబ్బంది వెళ్లిన అక్కడికి వెళ్ళ వద్దంటూ హుకుం జారీ చేస్తున్నారు. వాళ్లని బెదిరిస్తారు సారుకు చెప్పమంటావా అంటారు, పిఏలకు అవినీతి అక్రమాలు చేయడానికి ప్రత్యేక లైసెన్లు ఉన్నట్లుగా వ్యవహరిన్తున్నారం కొంతమంది. జిహెచ్ఎంసి కి రావాల్సిన ఆదాయం పీఏల జేబుల్లోకి వెళుతూ కోట్లు గడిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గత ప్రభుత్వాలలో అవినీతి అక్రమాలు ఉన్న ఇంత తీవ్ర స్థాయిలో లేవు ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమాలు మాత్రం గల్లీ లీడర్ నుంచి మంత్రి స్థాయి వరకు ఉన్నాయంటూ ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు అంటే పాలన ఎంత అవినీతిమయం అయిందో ప్రజలే అర్థం చేసుకోవాలి. సీతాఫలమండి డివిజన్ అక్రమ నిర్మాణాలకు కేంద్ర బిందువు అన్న సంగతి అందరికీ తెలిసిందే ఇక్కడ స్థానిక కార్పొరేటర్ కు కాసుల పంట పండుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక మెట్టుగూడ డివిజన్ పరిధిలోని చిలకలగూడ పోస్ట్ ఆఫీస్ వీధిలో ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండా పక్కింటి నెంబర్ 11-1-790 5 అంతస్తుల అక్రమ నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ అధికారులు రెండు నోటీసులు ఇచ్చి కూల్చివేతలు చేయకపోవడం వెనుక లంచాలే కారణమని స్థానికులు ఆరోపిస్తున్న ఇప్పటివరకు అధికారులు సిబ్బందిలో ఎలాంటి చలనం లేకపోవడం గమనార్హం. ఇక అడ్డగుట్ట డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట పార్కు పక్కన పక్కింటి నెంబర్10-5-20 వద్ద రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని అక్రమంగా 5 అంతస్తుల అక్రమ నిర్మాణం జరుగుతున్న స్థానికుల ఫిర్యాదులు, పత్రికలో కథనాలు ఏవి వచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం కూల్చివేతలు చేయకపోవడం వాళ్లు తీసుకున్న లంచాలే ఇందుకు నిదర్శనం అని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులే అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వానియమనిబంధనలను లంచాలకు అమ్ముకొంటూ జిహెచ్ఎంసి నీ భ్రష్టు పట్టిస్తున్నారని వీళ్ళపై విజిలెన్స్ అధికారులు, జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇక జిహెచ్ఎంసి పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతోంది. ఇప్పటికైన సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తారో లేక లంచాలు తీసుకున్న నీతి నిజాయితీకి కట్టుబడి కూల్చివేతలు చేయకుండా వదిలివేస్తారో వేచి చూద్దాం.



లంచం ఇచ్చుకో..

అక్రమ నిర్మాణాలు కట్టుకో



రెండు నోటీసులతో సెటిల్మెంట్లు

- అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న సికింద్రాబాద్ సర్కిల్ అధికారులు
- బయటపడుతున్న మాజీ ఏసిపి ముంతాజ్ బేగం అవినీతి, అక్రమాలు
- క్షేత్రస్థాయిలో అక్రమ నిర్మాణాలను అడ్డుకొని చైన్ మెన్ లు
- సికింద్రాబాద్ కార్యాలయానికే పరిమితమైన న్యాక్ ఇంజనీర్లు

# నిజామాబాద్ కొత్త పోలీస్ బాస్ గా సత్యనారాయణ

**రాచకొండ జాయింట్ సిపి బదిలీ**

**గతంలో కరీంనగర్ , రామగుండం సీపీగా పనిచేసిన సత్యనారాయణ**

**నిజామాబాద్ కు పూర్తి స్థాయి కమీషనర్ నియామకం**



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ పోలీస్? కమిషనర్?గా సత్యనారాయణ నియామకమయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు జారీ చేశారు. సత్యనారాయణ ప్రస్తుతం రాచకొండ జాయింట్ సీపీగా పనిచేస్తున్నారు. గతంలో కరీంనగర్ , అంతకుముందు రామగుండం పోలీస్? కమిషనర్?గా ఆయన పని చేశారు. ఆరు నెలలుగా నిజామాబాద్ పోలీస్? కమిషనర్?గా ప్రభుత్వం ఎవరినీ నియమించలేదు. ఈ నేపథ్యంలోనే ఇంచార్జీ పాలన కొనసాగుతోంది. నిర్మల్ ఎస్పీ సీహెచ్ ప్రవీణ్‌కుమార్ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.తెలంగాణలో త్వరలోఅసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్? కమిషనర్?గా సత్యనారాయణను ప్రభుత్వం నియమించినట్లు సమాచారం.

**నిజామాబాద్ ప్రజలకు తీరిన ఇబ్బందులు..**

ఇంతకాలం ఇంచార్జీ కమీషనర్ పాలనతో కమిషనరేట్ పరిధిలో పూర్తి స్థాయిలో కమీషనర్ అందుబాటులో లేదని నిజామాబాద్ నగర వాసులు అంటున్నారు. సీపీగా సత్యనారాయణ నియామకంతో తమకు పోలీస్ బాస్ అందుబాటులోకి వచ్చారని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఖైరతాబాద్ అసెంబ్లీ టికెట్ నాకు ఇవ్వండి గెలిచి చూపిస్తా

**మధుకర్ యాదవ్**

**కార్యకర్తల నాయకులు అండ బోలెడంత ఉంది**

**ఖైరతాబాద్ నియోజకవర్గం లో గెలిచేది కాంగ్రెస్ పార్టీనే**



ఖైరతాబాద్ (ప్రశ్న న్యూస్) ఖైరతాబాద్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు మధుకర్ యాదవ్ డిసిసి అధ్యక్షుడు రోహిన్ రెడ్డిని కలిసి ఖైరతాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ టికెట్ తనకు కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తనకు అండగా ఉన్నారని అదే కాకుండా ఖైరతాబాద్ నియోజకవర్గ ప్రజలు తనని వాళ్ళ ఇంటి వ్యక్తుల చూస్తారని ఈసారి ఖైరతాబాద్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని మధుకర్ యాదవ్ తెలిపారు.

# మల్కాజిగిరి రాజకీయమంతా గందరగోళం



- బిఆర్ఎస్ లో మైనంపల్లి సీటు ఉంటుందా.? ఊడుతుందా.?
- కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకుల ప్రచారమే లేదు
- అయోమయంలో మల్కాజిగిరి కార్యకర్తలు

**(ఆర్ కె-ప్రశ్న న్యూస్ బ్యూరో)**

మల్కాజిగిరి రాజకీయాలు రోజు రోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి మైనంపల్లి హనుమంతరావు కు ముఖ్యమంత్రి కేసీఆర్ సీటును ఖరారు చేసిన ఇప్పటివరకు అధిష్టానాన్ని మైనంపల్లి కలవలేదు. తన పట్టు కోసం మైనంపల్లి కేసీఆర్ ని కూడా లేక చేయడం లేదు అంటే బిఆర్ఎస్ పార్టీలో ఉంటాడా.? కాంగ్రెస్ పార్టీలో చేరుతాడని ప్రచారం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నంది కంటి శ్రీధర్ పరిస్థితి ఏమిటని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుసగుసలాడుతున్నారు. మైనంపల్లి హనుమంతరావు మాటలకు బీఆర్ఎస్ పార్టీలో నాయకులు ఏమి చేయాలో తోచక మౌనం వహిస్తున్నారు. మైనంపల్లి మాటలను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. అయితే మైనంపల్లి వర్గీలు సైతం దానిని గట్టిగానే తిప్పి కొట్టారు సొంత పార్టీ నాయకులు అని చూడకుండా మైనంపల్లికె అండగా నిలిచారు. బీఆర్ఎస్ పార్టీలో ఇప్పటివరకు కూడా మైనంపల్లి హనుమంతరావుపై క్రమశిక్షణ చర్యలు కానీ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం కాని చేయలేదు అంటే మల్కాజ్గిరి నియోజకవర్గంలో మైనంపల్లి హనుమంతరావుకు ఉన్న బలమేందో అధిష్టానానికి తెలుసు కాబట్టి. మైనంపల్లి హనుమంతరావుని అధిష్టానం ఏమి చేయలేకపోతుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని పుకార్ల షికారులు చేస్తున్న ఇప్పటివరకు మైనంపల్లి హనుమంతరావు మనసులో ఏముందో చెప్పకపోవడం చూస్తుంటే కేటీఆర్ విదేశీ పర్యటన నుంచి వచ్చిన తర్వాత మైనంపల్లి కేటీఆర్ తో మాట్లాడిన తర్వాత పార్టీలో ఉంటాడా కాంగ్రెస్ పార్టీ లో చేదుతారా.? ఏదో ఒక విషయం బయట పడుతుందని నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించిన కాంగ్రెస్, బిజెపి పార్టీ లు కానీ ఇప్పటి అభ్యర్థులను ప్రకటించకపోవడం చూస్తుంటే వారి పార్టీలో సరైన అభ్యర్థి లేడా.? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి నంది కంటి శ్రీధర్ అభ్యర్థిగా నిలబడతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుకుంటున్నారు కానీ మైనంపల్లి కాంగ్రెస్ లో వస్తే శ్రీధర్ పరిస్థితి ఏమిటని కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారని అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూస్తామన్న ధోరణిలో కార్యకర్తలు నాయకులు ఉన్నారని నియోజకవర్గ ప్రజలు ఎటువైపు మొగ్గు చూపుతారో వేచి చూడాలి. మరి బిజెపి పార్టీ నుంచి అభ్యర్థిగా రామచంద్రరావుని నిలబడతారని మొదట్లో ప్రచారం జరిగింది. ప్రస్తుతం ఆయన పేరు కూడా ఎక్కడ వినిపించడం లేదు.

అంతో ఇంతో మల్కాజిగిరి బిజెపి కార్పొరేటర్ శ్రవణ్ పేరు వినిపిస్తోంది అయితే బిజెపి కార్పొరేటర్ శ్రవణ్ మొదట్లో ఎమ్మెల్యే మైనంపల్లికి గట్టి పోటీ ఇచ్చారు అది తట్టుకోలేక మైనంపల్లి కార్పొరేటర్ శ్రవణ్ పై దాడులు చేపించారన్న ఆరోపణలు ఉన్నాయి. దానితో మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ కు ప్రజలలో మంచి ఇమేజ్ వచ్చింది. అదే కాకుండా ప్రజల సమస్యలపై అధికారులను, స్థానిక ఎమ్మెల్యేను, ఎంపీని కార్పొరేటర్ శ్రావణ్ నిలదీసిన సందర్భాలు చాలా ఉన్నాయి అందుకే కార్పొరేటర్ శ్రవణ్ కు ఎమ్మెల్యే టికెట్ దక్కొచ్చన్న ప్రచారం జరుగుతోంది. రామచంద్రరావు కూడా ఎక్కడ కనిపించడం లేదని మల్కాజ్గిరి నియోజకవర్గం బిజెపి టికెట్ ఇతరులకు వరిస్తుందన్న గుసగుసలు జరుగుతున్నాయి. మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు మల్కాజిగిరి నియోజకవర్గంకి చేసింది ఏమీ లేదని నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతానికి కార్యకర్తలని వేరే పార్టీ నుంచి బిజెపిలో చేర్పించడానికి కూడా ఎలాంటి కార్యక్రమాలు చేయలేదని అలాంటి వ్యక్తికి బిజెపి పార్టీ నుంచి టికెట్ ఇస్తే డిపాజిట్ వస్తుందా.? అని బిజెపి పార్టీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. బిజెపి పార్టీ ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు కార్యకర్తలకు గాని నాయకులకు గాని రామచంద్రరావు చేసింది ఏమీ లేదని ఇప్పుడు అతని అధిష్టానం అభ్యర్థిగా ప్రకటిస్తే పార్టీలో సగం మంది కార్యకర్తలు వేరే పార్టీలోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని బిజెపి పార్టీ అధిష్టానం సరైన నిర్ణయం తీసుకోవాలని నియోజకవర్గ కార్యకర్తలు కోరుతున్నారు. ఏది ఏమైనా మల్కాజిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్, బిజెపి పార్టీ లు మౌనంగా ఉన్నాయంటే మైనంపల్లి హనుమంతరావు ఏ పార్టీలో చేరతారో లేక బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటాడా అన్న ఆలోచన చేస్తున్నారే తప్ప నియోజకవర్గ అభివృద్ధి ప్రజా సమస్యలపై పోరాడుదామని కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులకు ఏమాత్రమూ లేదు వీళ్ల ప్రజల సమస్యలను పట్టించుకున్న దాఖలాలు లేవని మల్కాజ్గిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని మైనంపల్లి కాంగ్రెస్ పార్టీ కి వెళ్తే బలమైన అభ్యర్థిని నిలబడితే బిఆర్ఎస్ పార్టీకి విజయ అవకాశాలు మెండుగా ఉన్నాయని నియోజకవర్గ




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588